



సూర్య దినపత్రిక

www.suryaa.com

గుంటూరు పల్నాడు

శనివారం 08 నవంబర్ 2025 - పేజీలు 9


# అన్నదాతకు అండగా ఉండటానికి ఎన్జీరంగానే మాకు స్ఫూర్తి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** రైతు సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గుంటూరులో ఆచార్య ఎన్జీ రంగా 125వ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..."వందేమాతర గేయానికి 150 ఏళ్లు పూర్తయిన రోజునే ఆచార్య ఎన్జీ రంగా 125వ జయంతి జరుపుకోవడం ఆనందంగా ఉంది. రంగా జీవితం మనందరికీ ఆదర్శం. స్వాతంత్ర్య పోరాటంలో వెనకబడిపోతామనే కారణంతో పిల్లలనే వద్దనుకున్నారు రంగా దంపతులు. ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీలో చదువుకున్నప్పటికీ ఆయన జీవితమంతా స్వాతంత్ర్య సాధనకు, రైతు సంక్షేమానికి కృషి చేశారు'అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

- అన్నదాతకు అండగా ఉండటానికి ఎన్జీరంగానే మాకు స్ఫూర్తి
- రైతు బాంధవుడిగా ఎన్జీరంగా అందరికీ ఆదర్శం
- గత పాలకులు రైతుల్ని రోడ్డున పడేశారు - పంటల బీమా ఎగ్గొట్టారు
- రాష్ట్రంలో ఏ ఒక్కరైతూ అధైర్య పడొద్దు
- ధాన్యం కొన్న 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం
- ఎన్జీ రంగా 125వ జయంతి ఉత్సవాల్లో ముఖ్యమంత్రి
- చంద్రబాబు
- ఆధునిక రాజ్యాంగ సంస్థలు పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

### ఎన్జీ రంగాతో నాది ప్రత్యేక అనుబంధం

'ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్ వ్యవసాయ యూనివర్సిటీకి ఎన్జీ రంగా పేరు పెట్టాం. విభజన తర్వాత నవ్యాంధ్రలో వ్యవసాయ వర్సిటీకీ ఆయన పేరు పెట్టాం. రూరల్ డెవలప్ మెంట్‌పై నేను పీహెచ్‌డీ చేయాలనుకున్నప్పుడు రంగా రచనలు, అధ్యయనాలే నాలో స్ఫూర్తిని నింపాయి. 33 ఏళ్ల వయసులోనే ఆయన ఆంధ్ర రైతాంగ ఉద్యమాన్ని ముందుండి నడిపించారు. వెంకటగిరి జమీందారీ అణచివేతకు వ్యతిరేకంగా రైతుల పక్షాన నిలిచారు. 1964లో 17వ రాజ్యాంగ సవరణకు వ్యతిరేకంగా పార్లమెంటులో ప్రసంగించి రైతు భూమిని కట్టడి చేసే చట్టాన్ని ఆయన ఆపారు. ఎన్జీ రంగా 50 ఏళ్ల పాటు పార్లమెంటేరియన్ గా చేసిన సేవలకు గాను గిన్నిస్ వరల్డ్ రికార్డులకు ఎక్కడం అరుదైన గౌరవం'అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.



### రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

'తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు అధికారంలో ఉన్నా రైతు సంక్షేమం కోసమే పనిచేస్తుంది. ఇప్పుడు ఎన్డీఏ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తోంది. రైతుకు ఆదాయం పెరగాలంటే ఖర్చు తగ్గి ఉత్పత్తి పెరగాలి. 2014-2019 మధ్య కాలంలో వ్యవసాయ రంగం జీఎస్ డీపీలో 16.6 శాతం వృద్ధి రేటు సాధించింది. గత ఐదేళ్ల పాలనలో 10 శాతానికి తగ్గిపోయింది. 2024-25లో 15.45 శాతానికి పెంచాం. గత ప్రభుత్వ అసమర్థ పాలనతో రైతులు రోడ్డున పడ్డారు. రబీలో 48 లక్షల ధాన్యం కొనుగోలుకు రూ. 6 వేల కోట్లు మాత్రమే చెల్లించి రూ. 1,674 కోట్లు బకాయిలు పెట్టారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ బకాయిలు క్లియర్ చేశాం. 2024 -25లో 55 లక్షల 79 వేల టన్నుల ధాన్యాన్ని రూ. 12,857 కోట్లకు కొనుగోలు చేశాం. 8 లక్షల రైతులకు 24 గంటల్లోనే వారి అకౌంట్లకు నగదు జమ చేశాం. అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.7 వేలు జమ చేశామని ముఖ్యమంత్రి తెలిపారు.

### 95 శాతం పంట బీమా చెల్లించాం

ప్రభుత్వ యంత్రాంగం సహకారంతో టెక్నాలజీ వినియోగించి ఇటీవల తుఫాను నష్టాన్ని గణనీయంగా తగ్గించాం. విపత్తుల్లో నష్టపోయిన రైతులకు 2014-19లో హెక్టారుకు రూ. 20 వేలు అందిస్తే గత ప్రభుత్వం దాన్ని రూ. 17 వేలకు తగ్గించింది. ఎన్డీఏ ప్రభుత్వం రాగానే రూ. 25 వేలకు పెంచాం. మూడేళ్లు పంటల బీమా సొమ్ము ఎగ్గొట్టినవారు విమర్శలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే 95 శాతం పంట బీమా చెల్లించాం. మామిడికి రూ. 240 కోట్లు అదనంగా గిట్టుబాటు ధర ఇచ్చాం. పొగాకుకు రూ. 273 కోట్లు ఖర్చు చేశాం. కోకో రైతుకు రూ. 14 కోట్లు ఇచ్చాం. కాఫీకి 50 కేజీల చొప్పున ఎకరాకు రూ. 5 వేలు ఇచ్చాం. మిర్చికి రూ. 130 కోట్లు, టమాటాకు రూ. 12 కోట్లు, ఉల్లి దెబ్బ తిన్న చోట హెక్టారుకు రూ. 50 వేల చొప్పున రూ. 100 కోట్లు వ్యయం చేశామని ముఖ్యమంత్రి వివరించారు.

### సమర్థ నిర్వహణతోనే నీటి భద్రత

సమర్థ నీటి నిర్వహణ, ముందస్తు చర్యల వల్ల రిజర్వాయర్లు 95 శాతం నిండాయి. గత ప్రభుత్వంలో రిజర్వాయర్ల గేట్లను కూడా నిర్వహించలేకపోయారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో జలాశయాలను పూర్తిచేశాం. రాయలసీమలో కరువును జయించాం. రైతులు పండించిన పంటకు గిట్టుబాట ధర కల్పిస్తున్నాం. డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ ఇస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ రైతులకు వందశాతం సబ్సిడీ ,

వివరాలు 4 లో

# దేశభక్తిని, స్వాతంత్రోద్యమాన్ని వందేమాతర గీతం జ్వలింపజేసింది

### జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:.** వందేమాతరం.. ఒక చారిత్రాత్మక స్ఫూర్తి అని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. "వందేమాతరం 150 వసంతాల" ఉత్సవం కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశభక్తిని, స్వాతంత్రోద్యమాన్ని "వందేమాతర" గీతం జ్వలింపజేసిందన్నారు. అటువంటి మహత్తర గీతం పుట్టి 150 సంవత్సరాలు పూర్తిచేసుకోవడం గొప్ప అనుభూతిని ఇస్తుందన్నారు. 1875లో బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన ఈ గీతం భారత స్వాతంత్ర్య పోరాటంలో ప్రేరణ నింపిందన్నారు. ఆనందమఠం అనే నవలలో తొలిసారి భాగంగా వెలుగులోకి వచ్చిన వందేమాతర, 1905 బెంగాల్ విభజన వ్యతిరేక ఉద్యమంలో ఊపిరిగా నిలిచిందని పేర్కొన్నారు. బాల గంగాధర్ తిలక్, అరవింద ఘోష్, సుభాష్ చంద్రబోస్, లాలా లజపతిరాయ్ వంటి నేతలు ఈ పాటను జాతీయ ఉద్యమానికి సంకేతంగా ఉపయోగించారని తెలిపారు. దేశపట్ల నిష్కపటమైన భక్తి, త్యాగశక్తి, జాతీయ ఏకతను చాటిందని చెప్పారు. 150 వసంతాల తర్వాత కూడా %-% వందేమాతరం భారత ప్రజాస్వామ్య ఆత్మను, ఆత్మగౌరవాన్ని గుర్తు చేస్తూనే ఉందన్నారు. రాబోయే తరాలకు స్వతంత్ర భావజాలాన్ని మరింతగా అందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. విద్యాసంస్థలు, సాంస్కృతిక తదితర సంస్థలు జాతీయ గీతం చరిత్ర, ప్రాధాన్యం, పోరాట వారసత్వాన్ని యువతకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. వందేమాతరం .. ఒక పాట కాదని.. భారత జాతికి గౌరవ ప్రతీక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, ముఖ్య ప్రణాళిక అధికారి శేష శ్రీ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మెప్మా సిబ్బందిపై మంత్రి మనోహర్ ఆగ్రహం

### సమయపాలన పాటించండి

**తెనాలి, మేజర్ న్యూస్:** స్థానిక కొత్తపేటలోని మెప్మా కార్యాలయం సిబ్బందిపై రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మెప్మా విభాగ కార్యాలయానికి శుక్రవారం ఉదయం ఆకస్మికంగా ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా సమయం 10 గంటలు దాటిన కార్యాలయ తాళాలు తెరవకపోవడంపై ఆయన అగ్రహారం వ్యక్తం చేశారు. కార్యాలయంలో 16 మంది సిబ్బంది ఉన్నా సమయపాలన ఎందుకు పాటించలేదని అంటూ సిబ్బందిని ప్రశ్నించారు. దాతలు మంచి ఉద్దేశంతో ఈ భవనాన్ని మహిళల పురోగతికి ఉపయోగపడుతుందన్న భావనతో పురపాలక సంఘానికి అప్పగించారని, వారి ఆశయాన్ని నెరవేర్చాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, సిబ్బంది సక్రమంగా పని చేయకపోతే ఎలా అని ప్రశ్నించారు. భవనం క్రింద ఖాళీగా ఉన్న దానిలో మహిళలకు కట్టి శిక్షణ కేంద్రం ప్రారంభించాలని సూచించారు. అనంతరం మెప్మా విభాగ రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ మహిళలకు అని రంగాల్లో శిక్షణ ఇచ్చి వారి ఆర్థిక స్వాలంబనకు కృషి చేయటమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు అందుకోసం ఈనెల 25వ తేదీన డ్వాక్రా మహిళలకు అవగాహన కోసం మెగా సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. డిసెంబర్ ఒకటో తేదీ నుండి 45 రోజులు పాటు మహిళలకు వివిధ రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మహిళా సాధికారత కోసం దాతలు ఈ భవనాన్ని పురపాలక సంఘానికి అభినందనీయమని అన్నారు. క్రమంలో మెప్మా సీఎంఎం విజయ కుమారి, సి ఓ లు భవిత, సత్య తదితరులు పాల్గొన్నారు.






## ఏడవ వార్డులో రూ. కోటి 15 లక్షలతో అభివృద్ధి పనులు సమస్యల పరిష్కారానికి వేగంగా కృషి చేస్తా.

### 7 వ  వార్డు సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి , మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి ఈ 16 నెలలోనే ఏడవ వార్డులో రూ. 1.15 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. శుక్రవారం ఏడో వార్డు నాయకులతో జరిగిన సమీక్ష - సమావేశములో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి వేగంగా స్పందిస్తామన్నారు అవసరమైతే నిధులు సమీకరించేందుకు కృషి చేస్తామన్నారు .నాయకులు,  అధికారులు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను నేరుగా ఇంటింటికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలన్నారు సచివాలయాల్లో సేవలు వేగంగా పారదర్శంగా అందాలన్నారు. స్థానికులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. అభివృద్ధి పనుల్లో లోపాలంటే నా దృష్టికి తీసుకురావాలని స్థానిక కౌన్సిలర్ కు తెలిపారు. సమావేశంలో నాయకులు దరువురి నాగేశ్వరరావు , వార్డు నాయకులు , కూటమి అనుబంధ సంఘాల బాధ్యులు,తదితరులు ఉన్నారు.



## స్వాతంత్ర్య పోరాట గీతం వందేమాతరం

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిదాయక గీతం వందేమాతరం అని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. ఏటుకూరు జడ్పీ హైస్కూల్లో  శుక్రవారం వందేమాతరం గీతాన్ని రచించి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా గీతాలాపన కార్యక్రమంలో  ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే  మాట్లాడుతూ.. ఉద్యమానికి ధైర్యాన్నిచ్చిన ధ్వని తరంగం “వందే మాతరం” గీతాన్ని బంకిం చంద్ర ఛటర్జీ నవంబర్ 7, 1875న స్వరపరిచారు. ఆనంద మఠం అనే నవలలులోఈ గీతం మొదట వేలుబడింది. “వందేమాతరం” అంటే మాతృభూమిని వందనం చేయుట అని అర్థం.ఈ స్వరంతోనే అనేక యువకులు స్వతంత్ర ఉద్యమంలో భాగమయ్యారు. ఈ 150 వసంతాలు సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించడం వలన మన దేశ భక్తిని , సాంస్కృతిక  ఐక్యతను, గుర్తుచేస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్, కూటమి ముఖ్య నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్జీ రంగా జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ఎన్జీ రంగా జయంతి సందర్భంగా శుక్రవారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో నిర్వహించిన ఉత్సవాలకు గుం%ట%టూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ హాజరయ్యారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో రాజ్యాంగ ఆధునిక రాజ్యాంగ విలువలు అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు జిల్లా మట్టిలో పుట్టిన మాణిక్యం ఎన్జీ రంగా అని కొనియాడారు. మట్టి పరిమళాన్ని మనసుతో ఆలకించి రైతాంగం తరపున ఉద్యమాలు చేసిన నాయకుడని పేర్కొన్నారు. ఎన్జీ రంగా స్ఫూర్తితో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని చెప్పారు.  ఆధునిక వ్యవసాయ పద్ధతులు ద్వారా రైతులకు తక్కువ పెట్టుబడి అధిక దిగుబడి సాధించే విధంగా చర్యలు చేపట్టిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుదేనని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలోనూ చురుగ్గా పాల్గొన్న ఎన్జీరంగా రాజకీయాలనూ విలువలతో  చేశారని చెప్పారు. కోటపై ప్రభుత్వ ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ, ఇన్ ఫుట్ సబ్సిడీ వంటివి అందిస్తున్నామని పేర్కొన్నారు.



# వందేమాతరం గేయం  కు 120 సంవత్సరాలు

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:-1 నవంబర్ 7 :** మండలంలోనిద్రబ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు న్యాయ అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల కోర్టు న్యాయమూర్తి టి ప్రవళిక, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె కుమారస్వామి, పిడుగురాళ్ల రూరల్ ఎస్ ఐ మోహన్,కోపూరి వెంకటేశ్వర్లు,  హై స్కూల్ హెడ్ మాస్టర్ టి శ్రీనివాసరావు, ఆర్ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..మొట్టమొదటిసారిగా బకిన్ చందర్ చటర్జీ తన ఆనందభట్ నవలలో  వందేమాతరం నినాదం వ్రాసి ఉన్నారు. ఈ వందేమాతరం అనేది ఒక ఉద్యమంగా మారింది.1905 సంవత్సరంలో వందేమాతరం ఉద్యమంగా మొదలైంది. ఇది బెంగాలీ విభజనకు వ్యతిరేకంగా మొదలైంది. వందేమాతరం పాట పాడటమే బ్రిటిష్ వారిని కదిలించి వేసింది. వందేమాతరం నినాదాలతో భారతీయులు అందరూ ఎక్కడికి వెళ్లినా బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా బ్రిటిష్ వ్యతిరేకతను తెలియజేసేందుకు వందేమాతరం శక్తివంతమైన నినాదంగా మారిపోయింది. అన్ని చాట్ల  దేశవ్యాప్తంగా మొట్టమొదట ఉద్యమంగా మారింది. ఇది మన ఆంధ్రప్రదేశ్ లో వందేమాతరం ఉద్యమం గాడిచర్ల హరిసర్వోత్తమరావు నడిపారు. మన రాజమండ్రి ఉపాధ్యాయ పాఠశాలలో వందేమాతరం ఉద్యమం నడిచింది. దేశవ్యాప్తంగా డిపన్ చంద్రపాల్ , అరవింద్ ఘోష్ లాంటి నాయకులు అందరూ వందేమాతరం ఉద్యమం నడిపి



భారతీయుల్లలో నూతన చైతన్యాన్ని తీసుకువచ్చి, బ్రిటిష్ వ్యతిరేక స్వాతంత్ర సమరాన్ని ముందుకు తీసుకు వెళ్లిన సందర్భం ఇది.నేటికీ వందేమాతరం పుట్టి 120 సంవత్సరాలు అయిన ఈ సందర్భంగా మరొకసారి మనం వందేమాతరం పాడుకుందాం. ఆ రోజుల్లో వందేమాతరం అంటే వీపులు పగలగొట్టారు. చేతులు విరగ్గొట్టారు. అనేకమంది యోధులు, అనేకమంది నాయకులు ఈ వందేమాతరం నినాద%శీ% ఇవ్వటానికి వీధుల్లోకి వచ్చి కలెక్టర్లను, బ్రిటిష్ అధికారులను ఎదిరించినారు. ఆ స్ఫూర్తిని మనం తీసుకొని మన దేశాన్ని  ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నాను అన్నారు.

# నూతన సచివాలయం, ట్రెజరీ కార్యాలయాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కన్న

### ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా

**రాజుపాలెం మేజర్ న్యూస్:** మండల హెడ్ క్వార్టర్ లో 40 లక్షలతో నూతనంగా నిర్మించిన సచివాలయం మరియు కోటి 8 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ఉపకజనా కార్యాలయ భవనాలను శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ, తదనంతరం ఎంపీడీవో కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు కన్నా కు అందించారు. ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించిన శాసనసభ్యులు కన్నా ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ప్రజలు నా దృష్టికి కొన్ని సమస్యలు, గృహ,పెన్షన్, వైద్యం,పలు సమస్యలు తీసుకొచ్చారని, సమస్యల తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశామని .అందరి సమస్యలు పరిష్కరిస్తామని, ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. దేశంలో ఎక్కడా లేనటువంటి సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వం అందిస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేరుస్తున్నాం అని, చెప్పిన మాట ప్రకారం మొదటి విడతగా రాష్ట్ర ప్రభుత్వం 5000, కేంద్ర ప్రభుత్వం 2000 కలుపుకొని 7000 రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది. గత ప్రభుత్వం 12,500 ఇస్తామని చెప్పి కేవలం 7500 మాత్రమే ఇచ్చింది, ప్రజలకు కూటమి ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుందని, తల్లికి వందనం కింద ఒక కుటుంబంలో పిల్లలు ఎంతమంది



ఉన్నా 15 వేల రూపాయలు చొప్పున వేసాముఅని,గత ప్రభుత్వంలో అమ్మ ఒడి అందరికి ఇస్తామని మోసం చేసి ఒకరికె పరిమితం చేశారు. అన్నదాత సుఖీభవ, మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నాము, ఒక్కో రైతు కుటుంబానికి కేంద్రం సాయంతో కలిపి ఏడాదికి రూ.20 వేలు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఒక్కో రైతుకు తొలివిడతలో రూ.7 వేలు జమ చేశామని, కూటమి ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుంటే జగన్ వాటిని చూసి ఓర్వలేక విషప్రచారాలు చేస్తున్నాడు, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా తల్లికి వందనం, దీపం పథకం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, అన్నా కాంటీన్లు పునరుద్ధరణ యువతకు ఉద్యోగాలు హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అంచుల నరసింహారావు, తోట నరసయ్య, పవన్, పులిబండ్ల సాంబయ్య, పెద్దింటి శీను, పులిబండ్ల అశోక్ (సర్పంచ్ ),  వివిధ హోదాలో ఉన్న కూటమి  రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పైకస్ పార్క్  నిర్లక్ష్యం పై మంత్రి గరం గరం

- **పార్కును పాడు చేశారంటూ ఆగ్రహం అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేసి సంక్రాంతి నాటికి పూర్తి చేయాలని ఆదేశం**

**తెనాలి, మేజర్ న్యూస్:** స్థానిక ఐతానగర్ వివిఎస్ఆర్ కళాశాల పక్కనే ఉన్న పైకస్ పార్కును శుక్రవారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్, మున్సిపల్ కమిషనర్ రామా అప్పలనాయుడు పలువురు అధికారులతో కలిసి సందర్శించారు. పార్కు ఆవరణలో పిచ్చి మొక్కలు పెరిగి అస్తవ్యస్తంగా ఉండడానికి గమనించిన ఆయన అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి పార్కు నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆనాడు తాను శాసనసభ్యులుగా ఉన్నప్పుడు పైకస్ పార్కు కోసం రూ.1 కోటి  నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయడం జరిగిందని అటువంటి పార్కును గత పదేళ్ల  నుంచి పట్టించుకోకుండా పాడు చేశారని అన్నారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా ఈ పార్కు పరిస్థితి ఉందని అసహనం వ్యక్తం చేశారు. పార్కు అభివృద్ధికి అవసరమైన ఎలక్ట్రికల్ ఇతర పనులకు సంబంధించిన ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కాంట్రాక్టర్ కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని, అధికారులు చెప్పిన మాట సమాధానమిస్తూ,ఎల్లకాలం కాంట్రాక్టర్లపైనే ఆధారపడతారా అవసరమైతే బయట కాంట్రాక్టర్ పిలవండని సూచించారు.  చినరావూరు పార్కు పై  ప్రత్యేక దృష్టి సారించి బోట్ షికారు విషయంలో తగు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ తెనాలిలో గత నలభై , యాభై సంవత్సరాల నుండి పార్కులు నిర్లక్ష్యానికి ఆక్రమణలకు గురైన తరుణంలో తాను శాసనసభ్యునిగా



ఉన్న కాలంలో పలు పార్కులను అభివృద్ధి చేయడం జరిగిందని గుర్తు చేశారు. చినరావూరు పార్కుతో పాటు, ఐతానగర్ ప్రాంతంలో కూడా పార్కును ఏర్పాటు చేయాలని మంచి నీటి పథకం అభివృద్ధి చేసిన సమయంలో ఈ ప్రాంతంలో పార్కును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గత పది ఏళ్లకు పైగా పార్కులు నిర్లక్ష్యాన్ని గురయ్యాయని అన్నారు. పార్క్ అభివృద్ధికి కొత్త నమూనాలతో వచ్చే సంక్రాంతి నాటికి రూ. 2 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. నాడు పెదరావూరు నందివెలుగు రోడ్డు విస్తరణలో భాగంగా వృక్షాలను పాడుకానివ్వకుండా పెద్దపెద్ద వృక్షాలను నూతన సాంకేతిక పద్ధతిలో తీసుకువచ్చి ఇక్కడ నాటడం జరిగిందని గుర్తు చేశారు. ప్రజలు కూడా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ నిధులు అభివృద్ధి పనులకు ఉపయోగపడే విధంగా వినియోగించాలని అన్నారు. పార్కులో కొత్తరకం మొక్కలు నాటి మరింత అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆకుల శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఇంజనీర్ ఆంజనేయ రాజు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తన సంపాదనంతా తిరిగి సమాజానికే ఇచ్చేసిన" ఆదర్శ వైద్యుడు" డాక్టర్ పులిపాటి కోటేశ్వరరావు

## డాక్టర్ కోటేశ్వరరావు సంతాప సభలో డాక్టర్ టీ. సేవకుమార్




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** తన జీవితకాలం అంతా ,వైద్యునిగా అతి తక్కువ ఖర్చుకి వైద్య సేవలు అందించి ,చివరకు తన సంపాదనంతా కూడా సమాజానికే స్వచ్ఛందంగా ఇచ్చేసిన ఆదర్శ వైద్యులు, సమాజ హితి డాక్టర్ పులిపాటి కోటేశ్వరరావు అని సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టీ సేవ కుమార్ అన్నారు. శుక్ర వారం ఉదయం స్థానిక బ్రాడీపేట లోని ఎస్ హెచ్ ఓ మీటింగ్ హాల్లో ఎస్ హెచ్ ఓ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లినిక్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన డాక్టర్ పులిపాటి కోటేశ్వరరావు సంతాప సభ జరిగింది. డాక్టర్ కోటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం డాక్టర్ సేవకుమార్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలోని తాళ్లూరు మండలం, మారుమూల గ్రామం మాధవరంలో పేద కుటుంబంలో జన్మించిన డాక్టర్ కోటేశ్వరరావు తిరుపతిలోని శ్రీ ఎస్వీ వైద్య కళాశాల నుండి వైద్య విద్యలో పట్టా పొందారున్నారు. గుంటూరులో దీప్తి నర్సింగ్ హోమ్ ను స్థాపించి 40 ఏళ్లు పేదలకు తక్కువ ఖర్చుకే వైద్య, శస్త్ర చికిత్సల సేవలందించారన్నారు. ఎస్ హెచ్ ఓ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ టెక్నాలజీ–పారామెడికల్ సంస్థలో మైక్రో బయాలజీ అధ్యాపకునిగా ఎస్ హెచ్ ఓ కు పరిచయమై ఎస్ హెచ్ ఓ లో 12 సంవత్సరాలు సేవలు అందించారన్నారు. అరండల్ పేటలోని పుండరీ కాక్షుడు పార్కులో తెలుగు తల్లి విగ్రహంకు ఆయనే విరాళాలు ఇచ్చారన్నారు. తన స్థిరాస్తులు అమ్మి వచ్చిన ధనంతోను, తన దగ్గర గల ధనంతోను, తన తల్లిదండ్రుల పేరున, తన పేరున "పులిపాటి కోటమ్మ ,రామయ్య అండ్ డాక్టర్ కోటేశ్వరరావు "(పీకేఆర్ అండ్ డాక్టర్ కేఆర్) ట్రస్టునుఏర్పాటు చేసారన్నారు. ఆ ట్రస్టు ద్వారా డొంక రోడ్డులో ఒక కళ్యాణ మండపం, అమరావతి రోడ్ లో ఒక బాలుర హాస్టల్, అరండల్ పేటలో ఒక బాలికల హాస్టల్ నిర్మాణాలను వెంటనే ప్రారంభించారని దురదృష్టవశాత్తు డాక్టర్ కోటేశ్వరరావు ఆ భవనములలో సేవలు చూడకుండానే మరణించడం దురదృష్టకరమన్నారు. సంతాప సభలో పాల్గొన్న డాక్టర్ కోటేశ్వరరావు సన్నిహిత మిత్రులు కన్నా మాస్టారు మాట్లాడుతూ తన సంపాదనను, తన కనీస అవసరాలకు కూడా ఖర్చు చేయకుండా మొత్తం ప్రజా హితానికే ఖర్చు చేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు. కోట్లకుఅధిపతి అయినా చివరకు, చివరి దశలో అతి సాధారణ జీవితం గడిపారన్నారు .భార్య, కుమార్తెలు అమెరికాలో సురపడ్డారన్నారు. తన జీవితకాలంలో అంత సమాజ అభ్యుదయ భావాలు కలిగిన వ్యక్తిని తాను చూడలేదన్నారు. సభలో పాల్గొన్న ఎస్ హెచ్ ఓ హైపర్ టెన్షన్ డయాబెటిక్ క్లినిక్ వైద్యులు డాక్టర్ ఆర్ .నాగేశ్వర రావు, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మెడికల్ క్యాంప్స్ చైర్మన్ టి .ధనుంజయ రెడ్డి మాట్లాడారు. సంతాప సభలో ఎస్ హెచ్ ఓ మేనేజర్ పి .నిర్మల రాణి, జీవీఎస్ఎస్ ప్రసాద్ ,వి సదాశివరావు ,కావూరి సత్యనారాయణ ,రమణబాబు, కోట సత్యం ,గుర్రం వీరయ్య, శ్రీనివాసరావు, పి నరసింహారావు, మేకా రామారావు ,వెంకటేశ్వరరావు తదితరులు డాక్టర్ కోటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, డాక్టర్ కోటేశ్వరరావుతో, తమకు గల అనుబంధాలను, అనుభవాలను పంచుకున్నారు.



## పారిశుద్ధ్య నిర్వహణలో మంత్రి నాదెండ్ల అసహనం

**తెనాలి, మేజర్ న్యూస్:** స్థానిక కొత్తపేటలోని పలు ప్రాంతాల్లో రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ శుక్రవారం సుడిగాలి పర్యటన చేశారు. వార్డులో పారిశుధ్య నిర్వహణపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులని ఆదేశించారు. పలు వీదులలో పర్యటించిన ఆయన మురుగు కాలువలను పరిశీలించారు. అక్కడ పారిశుద్ధ్య నిర్వహణ అంతంత మాత్రంగా ఉండడంతో సానిటరీ ఇన్స్పెక్టర్ పై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. చాలా చోట్ల రోడ్లపై వ్యర్థాలు, కాలువల్లో మురుగు తొలగించక పోవడంపై సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సాధించాలని లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. చెత్త సేకరణ కాలువలు శుభ్రం చేయటం వంటి పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గురజాల నగర పంచాయతీ ఆధ్వర్యంలో వందేమాతరం గీతాలాపన



**గురజాల మేజర్ న్యూస్:** గురజాల నగర పంచాయతీ కమిషనర్ వై వి ఎల్ శివన్నారాయణ ఆధ్వర్యంలోసామూహిక వందేమాతరం గీతాలాపన వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం పాత పార్టేశ్వరి అమ్మవారి గుడి దగ్గర మున్సిపల్ కమిషనర్ వైవియల్ శివన్నారాయణ రావు ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బందితో కలిసి ఉదయం 10 గంటలకు వందేమాతర గీతం ఆలపించారు అనంతరం వందేమాతర గీతాన్ని మాజీ కోఆప్షన్ సభ్యులు బషీర్ బంకించంద్ర చటర్జీ రచించారని అన్నారు వందేమాతరం గీతం స్వతంత్ర పోరాటంలో దేశ ప్రజలందరినీ ఉత్తేజవంతులను చేసిందని అన్నారు గీతంలో బండి ఈశ్వర్ బాలకృష్ణారెడ్డి అంజి ప్రసాదు నాగుల మీద సైదా శీను వాసరావు తదితరు పాల్గొన్నారు.



## బాధితులకు అండగా సీఎం సహాయనిధి

**శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ**
**23 మంది లబ్ధిదారులకు రూ. 16.97 లక్షల విలువైన చెక్కుల పంపిణీ.**

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుంది శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 23మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.16,97,608 ల విలువైన చెక్కులను కన్నా అందించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ఆధీనంలోకి రాని వ్యాధులకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ఆరోగ్య మే లక్ష్యంగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు దరువూరి నాగేశ్వరరావు ,ముప్పాళ్ళ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు ,కళ్ళం వీర భాస్కరరెడ్డి ,వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీలో ఫుడ్ పాయిజన్ వ్యవహారంలో వాస్తవాలను నిగ్గు తేల్చాలి

## సీపీఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు




**మంగళగిరి, మేజర్ న్యూస్:** అమరావతిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పడిన ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో జరిగిన ఫుడ్ పాయిజన్ వ్యవహారంలో వాస్తవాలను నిగ్గు తేల్చాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. ఫుడ్ పాయిజన్ ఘటనపై ఆయన శుక్రవారం మధ్యాహ్నం మంగళగిరి పట్టణంలోని సీపీఐ నియోజకవర్గ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ నిర్లక్ష్య వైఖరి పై మండి పడ్డారు.. అమరావతి రాజధాని ప్రాంతంలో ఎస్ఆర్ఎం, అమృత, విట్ యూనివర్సిటి లు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటయ్యాయని తెలిపారు. మంచి విద్యను అందిస్తామనే ప్రచారంతో ఏపీ నవ రాజధాని ప్రాంతంలో ఇవి ఏర్పాటు కావడం పట్ల ప్రజలు హర్షించారని పేర్కొన్నారు. వారి బిడ్డల భవిష్యత్తు కోసం కనీస ప్రశ్నలు కూడా అడగకుండా లక్షల్లో ఫీజులు చెల్లించి చేర్పిస్తున్నారని తెలిపారు. అటువంటి విశ్వ విద్యాలయాలు తల్లి దండ్రుల పాలిట శాపంగా మారకూడదని అన్నారు. విద్యార్థుల ఆత్మ హత్యలకు, మానసిక వేధింపులకు, వారి ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేయటానికి విద్యాసంస్థల్లో అవకాశం ఉండకూడదని అన్నారు. ఎస్ ఆర్ ఎమ్ విశ్వవిద్యాలయంలో ఫుడ్ పాయిజన్ తో 300 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ స్పందించి ఆరుగురు అధికారులతో కమిటీని ఏర్పాటు చేశారని తెలిపారు. ఆ కమిటీతో పాటు ఎస్ఆర్ఎం యాజమాన్యం ఫుడ్ పాయిజన్ కు గల కారణాలను వెలికి తీసి వాటిని పరిష్కరించడంతో పాటు భవిష్యత్తులో జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు. లేదంటే సిపిఐ, ప్రజా సంఘాలు ప్రత్యక్ష ఆందోళనకు దిగుతాయని హెచ్చరించారు. యూనివర్సిటీలు తమకు ప్రభుత్వ పెద్దల అండ ఉందనే ధీమాతో పిల్లల తల్లిదండ్రులను ఫీజుల పేరుతో పీక్కు తింటాం అంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. గతంలో ఆయా యూనివర్సిటీలలో విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడిన దుర్ఘటనలు చోటు చేసుకోవడం బాధాకరమన్నారు. స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ విట్ యూనివర్సిటీని సందర్శించేందుకు వెళితే లోనికి అనుమతించలేదంటే వారి నియంతృత్వ వైఖరికి అద్దం పడుతోందని విమర్శించారు. విద్యార్థులకు మంచి విద్యను అందిస్తారని ఉదారంగా భూములు ఇచ్చి ప్రోత్సహిస్తే ప్రభుత్వాలకు ప్రతిష్టాత్మకమైన విశ్వవిద్యాలయాలు ఉరివేసే పరిస్థితి తీసుకురాకూడదని అన్నారు. తమ పిల్లలు ఆయా విశ్వవిద్యాలయాల నుంచి ఎప్పుడు బయటకు వస్తారా అని ఆందోళనతో ఎదురు చూసే పరిస్థితిని తల్లి దండ్రులకు తీసుకురావద్దని హితవు పలికారు. విద్యార్థి సంఘాలు బలంగా లేకపోవడం ఈ తరహా దుర్ఘటనలు చోటు చేసుకోవడానికి ఓ కారణమని ముప్పాళ్ళ నాగేశ్వరరావు అంగీకరించారు. చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో విద్యార్థి సంఘాలను ప్రోత్సహిస్తుంటారని, అధికారంలోకి వస్తే వాటిని కట్టడి చేస్తారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో విద్యార్థి సంఘాలు విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. లేకపోతే విచ్చలవిడితనం పెరిగిపోతుందని నిలువు దోపిడి అధికమవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు బలంగా లేకపోవడం వలన కార్పొరేట్ సంస్థలు విద్యను తమ చేతుల్లోకి తీసుకుంటున్నాయని అన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు తగు చర్యలు తీసుకునే పరిస్థితి కనిపించడం లేదని పేర్కొన్నారు . ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న 17 మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయటాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రజలకు సేవ చేసేందుకు ప్రైవేట్ సంస్థలు ముందుకు రావని అన్నారు. ప్రభుత్వం పిపిపి విధానం పేరుతో మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయటం సరికాదని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మాల్యాద్రి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు చిన్ని తిరుపతయ్య, మేడా హనుమంతరావు, సిపిఐ నగర కార్యదర్శి హనుమంతరావు, పట్టణ కార్యదర్శి ప్రభాకర్, సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్లో శుభ్రత ప్రమాణాలు పాటించండి: కమిషనర్ పులి శ్రీనివాసులు




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** పేద ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించే లక్ష్యంతో నడుస్తున్న అన్నక్యాంటీన్లలో శుభ్రత, సేవా ప్రమాణాలు మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అధికారులు, నిర్వాహకులను ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ చుట్టగుంట సమీపంలోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించి, భోజనం తీసుకుంటున్న వారితో మాట్లాడి ఆహారం నాణ్యత, రుచిపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. పరిసరాల శుభ్రతను పరిశీలించి, శుభ్రతను కాపాడాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన, శుభ్రమైన ఆహారం అందించడంలో ఎటువంటి రాజీ ఉండకూడదన్నారు. అన్న క్యాంటీన్లు పేదల మరియు కార్మికులకు ఆహారాన్ని కేవలం రూ.5కే అందిస్తున్నాయన్నారు. ప్రతి క్యాంటీన్‌ను శుభ్రంగా ఉంచి, సమయానికి భోజనం అందించాన్నారు. క్యాంటీన్ వద్ద మౌలిక వసతులను మెరుగుపరచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ విభాగాధికారులను ఆదేశించారు.

## భారతీయుల ఐక్యతా రాగం వందేమాతరం

### జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** వందేమాతర గీతం రచించి 150 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో భారతీయుల ఐక్యతా రాగం వందేమాతరం అని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అన్నారు. దేశం కోసం మనమేదైనా చేయాలి, మన బాధ్యతలు మనం నిర్వర్తించాలి అనే భావనను వందేమాతరం తీసుకువస్తుందన్నారు.



ప్రపంచ కప్ లాంటి పోటీల్లో అభిమానులు అందరూ ఏకకాలంలో వందేమాతరం పాడటం ద్వారా మన దేశ క్రీడాకారులకు మద్దతు తెలుపుతారన్నారు. స్థానిక శ్రీ సుబ్బరాయ %థ% నారాయణ కళాశాల నందు వందేమాతరం 150 ఏళ్ల సంబరాలు నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం పూర్తి గీతాలాపన, జాతీయ జెండాతో మారథాన్ లలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ జనగణమన మన జాతీయ గీతం అయితే వందేమాతరం మన ప్రార్థనా జాతీయ గేయం అన్నారు. కార్యక్రమంలో డీఆర్వో మురళి, ఆర్డీవో మధులత తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాతకు అండగా ఉండటానికి
## ఎన్జీరంగానే మాకు స్ఫూర్తి



( మొదటి పేజీ తరువాయి)

మిగిలిన వారికి 50 నుంచి 90 శాతం సబ్సిడీ ఇస్తున్నాం. కౌలు రైతులు అధైర్యపడొద్దు. ఆత్మహత్యలు చేసుకోవద్దు. అన్ని విధాలా ఆదుకుంటాం. మారిన ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల మార్పిడి చేసుకోవాల్సిన అవసరం ఉంది. మనం పండించిన పంటలను కొన్ని దేశాలు దిగుమతి చేసుకోవడానికి ఇష్టపడటం లేదు. అందుకు కారణం రసాయన ఎరువుల వాడకమే. సేంద్రీయ వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు, పంటలకు సేంద్రీయ ఎరువులను మాత్రమే వినియోగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులకు సూచించారు. అనంతరం ఆధునికరాజ్యాంగ వ్యవస్థలు అనే పుస్తకాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రి కె.అచ్చెన్నాయుడు, ఎంపీ లావు కృష్ణ దేవరాయలు, వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ రంగ నిపుణులు, తదితరులు హాజరయ్యారు. శ్రీకాకుళం జిల్లాతో ఆచార్య ఎన్.జి.రంగాకు అవినాభావ సంబంధం

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:.** లామ్ లో గల ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఆచార్య ఎన్.జి.రంగా ట్రస్టు ఆధ్వర్యంలో పద్మ విభూషణ్ ఆచార్య ఎన్.జి.రంగా 125వ జయంతి ఉత్సవాలలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాతో ఆచార్య ఎన్.జి.రంగాకు అవినాభావ సంబంధం ఉందన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న కు అత్యంత ఆప్తులన్నారు. శ్రీకాకుళం జిల్లా నుండి ఎన్నికలో సైతం పోటీ చేశారు. వ్యవసాయం సవాలుగా మారిందని, దానిని పక్కా ప్రణాళికలతో ముందుకు తీసుకువెళుతూ రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలని ముఖ్యమంత్రి అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు.పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఆచార్య ఎన్.జి.రంగా స్ఫూర్తి ప్రదాత అన్నారు. ఈ సందర్భంగా కుంచాల రామ కృష్ణ అనే రైతును, ప్రముఖ శాస్త్రవేత్త కొర్ర శ్రీనివాసరావును ముఖ్యమంత్రి సత్కరించారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు, టి.శ్రావణ్ కుమార్, నషీర్ అహ్మద్, గల్లా మాధవి, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయ అసోసియేట్ డీన్ డా.దుర్గా రావు, సంచాలకులు డా.పి.వి.సత్యనారాయణ, ఎన్.జి.రంగా కుటుంబ సభ్యులు రామనేని ఫణిరాజు తదితరులు పాల్గొన్నారు.







## కోడి పందాలు స్థావరంపై పోలీసుల మెరుపు దాడి


**నకరికల్లు మేజర్ న్యూస్:** నకరికల్లు మండలం చీమలమర్రి గ్రామ శివారులో చాగల్లు గ్రామం వద్ద కోడిపందాలు ఆడుతున్నారు అని సమాచారంతో నకరికల్లు ఎస్సై సతీష్ ఆయన సిబ్బందితో దాడి చేసి 12 మంది జూదగాళ్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి మూడు కోళ్లు 32 బైకులను 20వేల 450 రూపాయల సొమ్మును రికవరీ చేసినట్టు ఆయన తెలిపారు చట్ట విరుద్ధమైన కార్యకలాపాలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని అలాగే మైనర్ బాలురకు ఎటువంటి బైకులు ఇవ్వవద్దని చల్లగుండ్ల నుండి అడ్డరోడ్డు కి వైపు రాంగ్ రూట్ ను ఎవరో కూడా బైకులు నడపవద్దని అలా నడిపిన మెడల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని ఆయన అన్నారు ఎవరైనా అలా నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు



## గంజాయి ముఠా అరెస్ట్
## 3 కేజీల గంజాయి స్వాధీనం

**గుంటూరు క్రైమ్ మెజర్ న్యూస్:** గంజాయి వినియోగిస్తున్న ఏడుగురు వ్యక్తులను గుంటూరు నగరంపాలెం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గంజాయి ముఠాపై శుక్రవారం నిర్వహించిన దాడుల్లో మూడు కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నగరపాలెం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ కే అరవింద్ మాట్లాడుతూ నగరంపాలెం పోలీస్ స్టేషన్ సమీపంలోని జిల్లా పరిషత్ కార్యాలయం క్వాటర్స్ వెనుక ఖాళీ స్థలంలో గంజాయి విక్రయం, సేవిస్తున్నారన్న సమాచారం అందిందన్నారు. నగరం పాలెం సీఐ వై సత్యనారాయణ తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఏడుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకోగా ఇద్దరు వ్యక్తులు పారిపోయారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో మైనర్ యువకుడు ఉన్నారు. గంజాయి క్రయ, విక్రయాలను ఉపేక్షించేది లేదని వెస్ట్ డీఎస్పీ అరవింద్ తెలిపారు. దాడుల్లో ఎస్ఐ రాంబాబు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## అవయవదానం ద్వారా పునర్జన్మ :కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** అవయవ దానం ద్వారా పునర్జన్మ పొందినట్లేనని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రజా ఆలోచన వేదిక ఆధ్వర్యంలో నేత్ర, అవయవ, దేహదానాలపై వివరణాత్మకంగా ప్రచురించిన కరపత్రాలను శుక్రవారం కమిషనర్ తమ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల కళ్లు, అవయవ దానాలు చేయటం ద్వారా అనేక మంది అవసరార్థులకు పునర్జన్మ ప్రసాదించవచ్చునన్నారు. మరణానంతర దేహదానం వైద్య వృత్తిలో విద్యార్థుల పరిశోధనలకు ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. నిరంతరం సామాజిక బాధ్యతతో, వైజ్ఞానిక ఆలోచనలతో సృజనాత్మకత కార్యక్రమాలను రూపొందించుకొని ప్రజలలో చైతన్యం కలిగిస్తున్న ప్రజా ఆలోచన వంటి స్వచ్ఛంద సంస్థలు మరింతగా ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు మేదూరి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అంధ, మూఢ విశ్వాసాలు మనిషిని మరింతగా ఆలోచన రహితులుగా చేస్తాయని, శాస్త్రీయ ఆలోచనల ద్వారా విలువలతో కూడిన నాగరిక సమాజాన్ని నిర్మించవచ్చున్నారు. రక్తదానం, నేత్ర, అవయవ, దేహదానాలపై ప్రజా ఆలోచన వేదిక ఉద్యమంగా పని చేస్తుందన్నారు. రేట్ పెయిర్స్ అసోసియేషన్ నాయకులు వల్లూరి సదాశివరావు మాట్లాడుతూ తమ కుటుంబ సభ్యులు మరణానంతరం కూడా జీవించాలనుకునే వారు తమను 898522 9261, 9393912663 సంప్రదించాలని కోరారు. అనంతరం ఇటీవల వచ్చిన తుఫాన్లను సమర్ధవంతంగా ఎదుర్కొని గుంటూరు నగరంలో ఆస్తి, ప్రాణ నష్టాలకు గురికాకుండా నగర ప్రజలను కాపాడిన కమిషనర్ ను ప్రజా ఆలోచన వేదిక, రేట్ పేయర్స్ అసోసియేషన్ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో శివకృష్ణ, గండికోట సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు ప్లాట్ ఫాం రిక్షాల అందజేత

### -మంత్రి లోకేష్ కు చిరువ్యాపారుల కృతజ్ఞతలు



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి పట్టణంలోని చిరువ్యాపారులకు మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. శుక్రవారం మంత్రి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి పట్టణానికి చెందిన పలువురికి బడ్డీ దుకాణాలు, టిఫిన్, తోపుడు బళ్లు, ట్రైసైకిల్, ప్లాట్ ఫామ్ రిక్షాలను అందజేశారు. 27వ వార్డుకు చెందిన షేక్ బేగం, 2వ వార్డుకు చెందిన పారేపల్లి నాగమణికి తోపుడు బళ్లు, 18వ వార్డుకు చెందిన పొట్లబత్తుని రాజ్యం, 2వ వార్డుకు చెందిన చెన్నం అప్పారావు, 24వ వార్డుకు చెందిన కామబత్తుల దుర్గకు టిఫిన్ బళ్లు అందజేశారు. 21వ వార్డుకు చెందిన బిట్రా సీతామహాలక్ష్మికి ప్లాట్ ఫామ్ రిక్షా, పంది కోటేశ్వరరావుకు ట్రైసైకిల్ అందజేశారు. తమకు ఇంతటి సాయం చేసిన మంత్రి నారా లోకేష్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ మాట్లాడుతూ చిరువ్యాపారులను ఆదుకోవాలనే ఉద్దేశంతోనే మంత్రి నారా లోకేష్ తోపుడు బళ్లు, టిఫిన్, ప్లాట్ ఫామ్ రిక్షాలు, ట్రై సైకిళ్లు, ఇస్త్రీ బళ్లు వంటి వివిధ రకాల బళ్లు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. చిరువ్యాపారులకు మంత్రి నారా లోకేష్ ఎల్లప్పుడూ అండగా ఉంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షురాలు వాసా పద్మ, 2వ వార్డు అధ్యక్షులు కట్టా దుర్గాప్రసాద్, 24వ వార్డు అధ్యక్షులు గంజి చంద్రశేఖర్, 7వ వార్డు అధ్యక్షురాలు మైనాల లావణ్య, కారంపూడి చిరంజీవి, ఆకునూరి ఉమామహేశ్వరరావు, వెలుగోటు అన్నపూర్ణమ్మ, ఆకురాతి జయలక్ష్మి, దామర్ల చంద్రం, గుంటి నాగరాజు, మందు రాంబాబు, దామర్ల రాంబాబు, పాలది ఏసుదాసు, మునగపాటి వెంకటేశ్వరావు,జంజనం సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ న్యాయ సేవల దినోత్సవము సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు

## - న్యాయమూర్తి టి.ప్రవళిక




**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి వారి ఆదేశానుసారం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు వారి సూచనల మేరకు పిడుగురాళ్ళ మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ టి ప్రవళిక ఆధ్వర్యములో జాతీయ న్యాయ సేవల దినోత్సవము - నవంబర్ 9 సందర్భంగా న్యాయ అవగాహనా సదస్సు నవంబర్ 7 న పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించడం జరిగినది. జాతీయ న్యాయ సేవల దినోత్సవము సందర్భంగా ఈ న్యాయ అవగాహనా సదస్సు నందు న్యాయమూర్తి ప్రవళిక మాట్లాడుతూ..విద్యార్థిని, విద్యార్థులకు గల న్యాయ పరమైన హక్కులు, చట్టాలను గురించి తెలియజేసారు. జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా సమానత్వం సాధించడానికి అందరికీ న్యాయం అందించాల్సిన ఆవశ్యకతను, పేదలైన వారికి ఉచిత న్యాయ సేవలు అందించడం యొక్క ప్రాముఖ్యతను, చట్టాలు, న్యాయ సంబంధిత విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని నొక్కి చెప్పారు. అలాగే, వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్‌లు వంటి కార్యక్రమాలను సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. అందరికీ న్యాయం అందినప్పుడే సమానత్వం సాధ్యమవుతుందన్నారు. పేదలకు న్యాయం: ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వారికి ఉచిత న్యాయ సహాయం అందించడం న్యాయ సేవా సంస్థల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ప్రజలకు చట్టాలు, న్యాయ సంబంధిత విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రత్యేకమైన వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్‌లు, న్యాయ సహాయ కార్యక్రమాలను నిర్వహించాలి. **చట్టాల ప్రాముఖ్యత :** 1995లో అమల్లోకి వచ్చిన న్యాయ సేవా అధికార చట్టం పేదలకు న్యాయం అందుబాటులోకి తేవడానికే రూపొందించబడిందన్నారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె కుమారస్వామి, మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవల దినోత్సవము యొక్క ప్రాముఖ్యతను తెలియజేసినారు. ఈ కార్యక్రమములో బార్ అస్సోసియేషన్ సెక్రటరీ కె. వెంకటేశ్వర్లు, న్యాయవాదులు వి వెంకట సుబ్బారావు, పిడుగురాళ్ళ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ మోహన్, పిడుగురాళ్ళ పట్టణ పోలీస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్ వడ్లమూడి నాగార్జున, జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ టి శ్రీనివాసరావు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమమును విజయవంతం చేసిన బార్ అసోసియేషన్ సభ్యులకు న్యాయమూర్తి టి ప్రవళిక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వందేమాతరం గేయం భారత జాతి ఐక్యతకు, దేశభక్తి స్ఫూర్తికి ప్రతీక



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు పట్టణంలోని పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్ నందు వందేమాతరం గేయ రచన జరిగి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ విశిష్టమైన కార్యక్రమం అకాడమిక్ డైరెక్టర్ లేళ్ల కృష్ణవేణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతాపార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు పాల్గొని "వందేమాతరం గేయం భారత జాతి ఐక్యతకు, దేశభక్తి స్ఫూర్తికి ప్రతీక" అని పేర్కొన్నారు ఈసందర్భంగా జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ మన స్వాతంత్ర్య సమరయోధులకు వందేమాతరం ఒక ప్రేరణగా నిలిచిందని అన్నారు. జాతీయ వాద శక్తులు అందరూ ఒక తాటి పైకి రావాలి. వందేమాతరం, భారత్ మాతా కి జై నినాదాలు ప్రతిధ్వనించాలి. వందేమాతరం స్ఫూర్తి ని మనమంతా తెలుసుకుని, వందేమాతరం గీతాన్ని ఆలపించాలి. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్తూరు వెంకట సుబ్బారావు, వై.వి. సుబ్బారావు, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్, వందేమాతరం కార్యక్రమం గుంటూరు జిల్లా కన్వీనర్ మంత్రి సుగుణ, డాక్టర్ రాధా మాధవి, జిల్లా కార్యదర్శి కె. నారాయణ రెడ్డి, నాగమల్లేశ్వరి యాదవ్, వాణి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మయ్య మాదిగ



**తెనాలి, మేజర్ న్యూస్ :** భారతదేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడి యావత్ భారతదేశ దళిత వ్యవస్థపై జరిగిన దాడి అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ అన్నారు. సాక్షాత్తు సుప్రీం కోర్టులో చెప్పు దాడి చేసిన రాకేష్ కిషోర్ పై ఇప్పటివరకూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఉసురుపాటి మండిపడ్డారు. స్థానిక గాంధీచౌక్ ప్రిన్సెస్ హొటల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ నవంబర్ 20న న్యూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నిర్వహించనున్న హలో దళిత్ చలో ఢిల్లీ మహా ధర్నా ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కిన్నెర నాగరాజు మాదిగ,రాష్ట్ర కో కన్వీనర్ ఏటుకూరి విజయ్ కుమార్ మాదిగ, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు నలుకుర్తి కోటేశ్వరరావు మాదిగ, రాష్ట్ర కన్వీనర్ దున్నా రాబట్, జిల్లా ఇన్చార్జ్ కొమరాల శ్రీనివాసరావు, ఉన్నం ధర్మారావు మాదిగ, కొండమూది శ్రీనివాసరావు, కారసాల వీరబాబు, నలుకుర్తి గోపి,కటేవరపు రవి,ఏటుకూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్యాన్సర్ డే




**దాచేపల్లి మేజర్ న్యూస్ :** క్యాన్సర్ డే కార్యక్రమాన్ని పురస్కరించుకొని వైద్యాధికారి డాక్టర్ షేక్ షాహిన్ సుల్తానా ఆధ్వర్యంలో శుక్రవారం రోజున మండలంలోని దాచేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు అవగాహన కార్యక్రమము, ర్యాలీ నిర్వహించడం అయినది. ఈ సందర్భంగా వైద్య అధికారి మాట్లాడుతూ నోటి క్యాన్సరు, బ్రెస్ట్ క్యాన్సరు, గర్భాశయ ముఖద్వారా క్యాన్సరు మొదటి దశలోనే గుర్తించి 18 సంవత్సరాల దాటిన ప్రతి ఒక్కరు సంవత్సరమునకు ఒకసారి ఉచిత పరీక్షల ద్వారా క్యాన్సర్ ను నివారించవచ్చునని, వ్యక్తిగత పరిశుభ్రత, పోషక ఆహార విలువలు పాటించడం ద్వారా క్యాన్సర్ వ్యాధిని అదుపులో ఉంచవచ్చునని చెప్పడమైనది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మధు, ఆరోగ్య విస్తరణ అధికారి పట్టాభి, సూపర్వైజర్లు లక్ష్మయ్య, లలిత కుమారి, మేరీ కుమారి ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు లతా డయాబెటిక్ కేర్ వైద్యశాలలు ఉచిత వైద్య శిబిరం



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రకాశం రోడ్డు లోని లతా డయాబెటిక్ కేర్ వైద్యశాలలో శనివారం రెయిన్బో రెయిన్బో ట్రస్ట్, లతా డయాబెటిక్ కేర్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు డాక్టర్ జీవన లత తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఒమేగా హాస్పిటల్ వారిచే గర్భాశయ ముక్క ద్వార క్యాన్సర్లు నిర్ధారణ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని దానితోపాటు ఫైన్ నీడిల్ ఆస్పిరేషన్ టెక్నాలజీ ద్వారా రొమ్ము గడ్డలను పరీక్షించి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా పురుష లకు స్త్రీలకు థైరాయిడ్ షుగర్ వంటి జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఏ అవకాశాన్ని పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. మరిన్ని వివరాలకు 9014369149 నెంబర్లు సంప్రదించాలని వారు కోరారు.

# ఈ నెల 10 న రైతు సంఘం డివిజన్ మహాసభ



**తెనాలి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తెనాలి డివిజన్ మహాసభ ఈనెల 10వ తేదీ న తెనాలి ఆర్ టి సి బస్టాండ్ ఎదురుగా గల ఎస్ డబ్ల్యూ ఎఫ్ కార్యాలయంలో జరుగుతుందని జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి తెలిపారు. శుక్రవారం కొల్లిపర మండలం వల్లభాపురం పేరంటాలమ్మ గుడి, మున్నంగి, అత్తోట యాదవ పాలెం వద్ద జరిగిన రైతుల సమావేశం లో ఆయన మాట్లాడారు. ఖరీఫ్ నుండి ఇప్పటివరకు ప్రకృతి వైపరీత్యం కారణంగా రైతులు నష్టపోయారని తెలిపారు. 2024 జనవరి 19 దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ లో పసుపు కాలిపోయినప్పుడు రైతు సంఘం బాధిత రైతులకు అండగా నిలబడి పరిహారం కొంతమేరకు ఇప్పించేందుకు కృషి చేశామని తెలిపారు. వల్లభాపురం తెనాలి రైతులకు బ్యాంకు నుండి పశు పోషణ నిమిత్తం ఆర్థిక సాయం ఇప్పించటం జరిగిందని పేర్కొన్నారు. పెదవడ్లపూడి హై లెవెల్ ఛానల్ ఎత్తిపోతల పథకం ప్రారంభించేందుకు సంఘం కృషి చేసిందని పేర్కొన్నారు. గత మహాసభ నుండి ఇప్పటివరకు జరిగిన కార్యక్రమాలను భవిష్యత్తులో జరగవలసిన కార్యాచరణ గురించి మహాసభలో చర్చించి నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని వివరించారు. కనుక పసుపు రైతులు కవులు పాల రైతులు హాజరై సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశాలలో వంగ శివారెడ్డి అవుతూ సర్విరెడ్డి లంకిరెడ్డి సాంబిరెడ్డి దేశ బోయిన నాగపుణేశ్వరరావు కేసరి మాధవరెడ్డి అచ్యుత సురేష్ లంకిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య ఎన్జీ రంగ జయంతి వేడుకలు



**తెనాలి, మేజర్ న్యూస్ :** ఆచార్య ఎన్జీ రంగా 125వ జయంతి సందర్భంగా తెనాలి ఐతానగర్ పశువుల ఆసుపత్రి వద్ద గల రంగా విగ్రహమునకు రైతులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివ సాంబిరెడ్డి అయితే నగర్ రైతు సంఘం అధ్యక్షులు ఈదర పూర్ణచంద్ మాజీ కౌన్సిలర్ మేకల చిట్టిబాబు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా భారతదేశంలో రైతుల గురించి రంగా పోరాటాలు చేశారని తెలిపారు. పార్లమెంట్లో కూడా పోరాడారు. సాంబి రెడ్డి మాట్లాడుతూ 1936 లో ఏకే గోపాలన్ స్వామి, దయానంద సరస్వతి తదితరులు కలిసి అఖిలభారత కిసాన్ సభను సభను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు తెలిపారు. ఇప్పుడు పార్లమెంటు అసెంబ్లీలో రైతు సమస్యలు గురించి మాట్లాడేవారు కరువయ్యారని ఆయన ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో కన్నెగంటి మురళీకృష్ణ నన్నపనేని బుచ్చయ్య చౌదరి వెలగపూడి శ్రీహర్ష తదితరులు పాల్గొన్నారు.

# నేడు పట్టణంలో విద్యుత్ కోత

**తెనాలి, మేజర్ న్యూస్ :** విద్యుత్ లైన్ల మరమ్మత్తులు, తీగలకు అడ్డుగావున్న చెట్ల కొమ్మలు తొలగింపు కారణంగా తెనాలి పట్టణంలో శనివారం విద్యుత్ కోత ఉంటుందని విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బోరుగడ్డ అశోక్ కుమార్ తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ కోత ఉంటుందని చెప్పారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ




**తెనాలి, మేజర్ న్యూస్ :** జాతీయ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నందులపేట పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ క్యాన్సర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పాత ప్రభుత్వ వైద్యశాల నుండి పలు వీధులలో ర్యాలీ నిర్వహించిన అనంతరం అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక మాట్లాడుతూ ప్రతి ఏటా నవంబర్ 7 న భారత దేశవ్యాప్తంగా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్యాన్సర్ పై ప్రజలలో అవగాహన కల్పించడంతో పాటు చర్చా వేదికలు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. స్క్రీనింగ్ పరీక్షలు చేయటం వ్యాధి నిర్ధారణ మరియు చికిత్స ద్వారా భారతదేశంలో క్యాన్సర్ తీవ్రతను తగ్గించడం లక్ష్యం అన్నారు. భారత దేశంలో ప్రతి ఏటా సుమారు 7 లక్షల క్యాన్సర్ కేసులు నమోదు అవుతున్నాయని, ఇందులో కొన్ని కేసులు నయం చేయలేని స్థితిలో ఉంటున్నాయని పేర్కొన్నారు. దీనికి కారణం సకాలంలో స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ప్రజల్లో క్యాన్సర్ పై అవగాహన లేకపోవడమే ప్రధాన కారణం గా తెలిపారు. ఇటీవల కాలంలో పొగాకు సంబంధిత క్యాన్సర్ కేసులు ఏడు రెట్లు పెరిగాయని తెలిపారు. క్యాన్సర్ రాకుండా ఉండేందుకే పొగాకు వినియోగాన్ని మద్యపాన్ని వినియోగాన్ని మానివేయాలని సూచించారు. కార్యక్రమంలో తెనాలి పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ పట్టణ ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, ఆరోగ్య పర్యవేక్షకులు చింతల ప్రసన్న పుష్పలత, బండారు మల్లేశ్వరరావు, దీపాల శ్రీనివాసరావు,ఆరోగ్య కార్యకర్తలు మున్నంగి రత్నాకరరావు, షేక్ రషీద్,షేక్ నవీద్, సయ్యద్ కరిముల్లా, సంకాశరత్ బాబు,దీపాల శ్రీనివాసరావు, ఆలా వేణుగోపాల రావు, లెప్రసోసైటీ సూపర్వైజర్ రమణ,క్షయ నివారణ విభాగ పర్యవేక్షకులు రవి కుమార్, వార్డు హెల్త్ సెక్రటరీలు జంషద్ బేగం, అక్కమ్మ, సుమతి, నాగేశ్వరమ్మ, ఆశా కార్యకర్తలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో-కన్వీనర్ గా ధర్మారావు మాదిగ



**తెనాలి, మేజర్ న్యూస్ :** ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ గా ఉన్నం ధర్మారావు మాదిగ నియమితులయ్యారు. పట్టణంలోని హెూటల్ ప్రిన్సెస్ లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఈ నియామకాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ మాట్లాడుతూ 30 ఏళ్ల ఉద్యమ చరిత్రలో ధర్మారావు మాదిగ పాత్ర ఎంతో ఉందన్నారు. జాతికి కోసం అహర్నిశలు కృషి చేసిన ధర్మారావు మాదిగను రాష్ట్ర కో కన్వీనర్ గా ప్రకటిస్తున్నామన్నారు. ఈ నెల 20న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిన్నెర నాగరాజు మాదిగ, ఏటు కూరి విజయ్ కుమార్ మాదిగ, రాబట్ మాదిగ, కొమరాల శ్రీనివాసరావు మాదిగ, కొండమూది శ్రీనివాసరావు మాదిగ, కరసాల వీరబాబు మాదిగ, నలుకుర్తి గోపి మాదిగ, కటేవరపు రవి మాదిగ, ఏటుకూరి రాజేష్ మాదిగ పాల్గొన్నారు.

# 9 న సీఎం చంద్రబాబు శంకర కంటి ఆసుపత్రికి రాక



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** శంకర కంటి ఆసుపత్రి కార్యక్రమంలో పాల్గొనుటకు ఈ నెల 9వ తేదీన ముఖ్యమంత్రి విచ్చేస్తున్నందున శుక్రవారం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. పెదకాకాని మండలం లో హెలిపాడ్ ముఖ్యమంత్రి పాల్గొనే ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సూపరింటెండెంట్ వకుల్ జిందాల్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆర్.వి.ఆర్, జె.సిలో వర్క్‌షాప్

## - హాజరైన ఫార్మసీ విద్యార్థులు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** ఫార్మా పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి ఏఐ, ఐ 4.0 కీలకమని, విద్యార్థులు సమాజ శ్రేయస్సుకు దోహదపడే నూతన ఆవిష్కరణలలు జరిపి దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్, కె. మద్దినేని వారు ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. స్థానిక చౌడవరం లోని ఆర్.వి.ఆర్, జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్ వి ఆర్ జె సి సి ఈ - ఎస్ టి పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో " ఏ ఐ, ఐ 4.0 టూల్స్ ఫర్ ఇన్నోవేటర్స్ అండ్ ఎంట్రప్రెన్యూర్ పై జరిగిన వర్క్‌షాప్ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులతో పాటు పలు ఫార్మసీ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. వర్క్‌షాప్‌లో నిపుణులు బయోమెడికల్, అగ్రిటెక్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి రంగాల్లో సమస్యల పరిష్కారం, ఆవిష్కరణల ప్రాధాన్యతను వివరించి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ, ఇండస్ట్రీ 4.0 (I4.0) వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలు పరిశ్రమలకు, స్టార్టప్‌లకు, నూతన ఆవిష్కర్తలకు ఉపకరిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటూ వారిలోని ఆలోచనా శక్తిని స్టార్టప్‌లు, ఆవిష్కరణల దిశగా మలచుకోవాలని కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం ఉద్యోగాలకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే ఉత్పత్తులు, సేవలను సృష్టించే దిశగా అడుగులు వేయాలని, నూతన స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు కళాశాల RJ E-NEST ద్వారా ఆర్థిక, సాంకేతిక సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.టి.బి.ఐ ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డా.ఎమ్.వి.పి.చంద్రశేఖర్ రావు, సిఈఓ డా.ఆర్.హఫీజ్ బాషా, విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# పోరాడితేనే సమస్యల పరిష్కారం

## - సీఐటీయూ నాయకులు వివి జవహర్ లాల్




**మంగళగిరి, మేజర్ న్యూస్ :** కార్మికుల సమస్యలను పోరాటాల ద్వారానే పరిష్కారం అవుతాయని సీఐటీయూ నాయకులు వివి జవహర్ లాల్ అన్నారు. మంగళగిరి ఎయిమ్స్ లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు, కార్మికులకు వెంటనే ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళగిరి ఎయిమ్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎయిమ్స్ గేటు వద్ద జరుగుతున్న నిరసన కార్యక్రమం శుక్రవారం నాటికి నాలుగో రోజు చేరింది. ఈ సందర్భంగా నిరసన దీక్ష కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఎయిమ్స్ యాజమాన్యం గతంలో పనిచేసిన కార్మికులకు ఎరియర్స్ వెంటనే చెల్లించాలని కోర్టు తీర్పు చెప్పినప్పటికీ యాజమాన్యం అమలు చేయడం లేదని విమర్శించారు. 2019 సంవత్సరంలో చదువుకొని ఉపాధి కోసం ఉద్యోగాలు లేక సెక్యూరిటీ గార్డులుగా ఉద్యోగాలు చేసిన వారు ఏరియర్స్, బోనసులు కాంట్రాక్ట్ యాజమాన్యం ఇవ్వలేదని దీనిపై సిఐటియు ఆధ్వర్యంలో హైదరాబాద్ లేబర్ కోర్టులో కేసు వేయడం జరిగిందని తెలిపారు. ఏరియస్ చెల్లించమని కోర్టు తీర్పు చెప్పినప్పటికీ యాజమాన్యం కార్మికులకు చెల్లించలేదని అన్నారు. వెంటనే ఈ సమస్య చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులను పనిలో నుండి తొలగించి, వారి స్థానంలో పెట్టుకునే కార్మికుల దగ్గర కాంట్రాక్టర్ లక్షల రూపాయలు లంచాలు తీసుకుంటున్నారని విమర్శించారు. కాంట్రాక్టర్ పై యాజమాన్యం కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. కొంతమంది కాంట్రాక్టర్లు కార్మికుల జీతం నుండి పీఎఫ్ కట్ చేసి అది మాత్రమే పిఎఫ్ కార్మికుల ఖాతాలో జమ చేస్తున్నారని అన్నారు. యాజమాన్యం వాటా చెల్లించడం లేదని విమర్శించారు. సిఐటియు సీనియర్ నాయకులు జెవి రాఘవులు మాట్లాడుతూ యాజమాన్య వాటా పిఎఫ్ కార్మికుల ఖాతాలో జమ చేయాలని, ఎస్ఐ కార్డులు కూడా అందజేయాలని అన్నారు. ఎయిమ్స్ లో ఉద్యోగాల నోటిఫికేషన్ జారీ చేసినప్పుడు సంవత్సరాల తరబడి పనిచేస్తున్న కార్మిక, ఉద్యోగులకు అవకాశం కల్పించాలని అన్నారు. ఎయిమ్స్ లో పనిచేస్తున్న కార్మికుల జీతాలు కాంట్రాక్ట్ యాజమాన్యం ఆలస్యంగా చెల్లిస్తున్నారని అన్నారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్ ఎస్ చెంగయ్య మాట్లాడుతూ ఎయిమ్స్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం బాలాజీ, యూనియన్ నాయకులు ఏ రవి, ఏ శ్రీనివాసరావు, కే సతీష్, ఎన్ శ్రీరామ్, జి వేణు, సుబ్బారావు, సురేష్, పి ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు.

# లామ్ లో సీఎం చంద్రబాబుకు కలెక్టర్ ఘన స్వాగతం



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** లామ్ లో గల ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఆచార్య ఎన్.జి.రంగా ట్రస్టు ఆధ్వర్యంలో పద్మ విభూషణ్ ఆచార్య ఎన్.జి.రంగా 125వ జయంతి ఉత్సవాలలో పాల్గొనుటకు శుక్రవారం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ ఘన స్వాగతం పలికారు.

# గురజాల మార్కెట్ యార్డ్ సమావేశం



**గురజాల మేజర్ న్యూస్ :** రైతుల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్లపై కమిటీ సమావేశంలో పలు ప్రతిపాదనలు పెట్టినట్లు గురజాల మార్కెట్ యార్డ్ చైర్మన్ బెల్లంకొండ భారతి బద్రి తెలిపారు శుక్రవారం దాచేపల్లి లోని హార్డ్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా ట్రస్ట్ బుకింగ్ చేపట్టేలా సభ్యులు ప్రోత్సహించాలన్నారు ఈ కార్యక్రమంలో యార్డు కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# అవసరమైన నైపుణ్యాలు పెంపొందించుకుని

## ఉత్తమ ఉపాధి అవకాశాలు పొందాలి



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** మన దేశంలోని హైదరాబాద్, విశాఖపట్నం, బెంగుళూరు, ముంబై, న్యూఢిల్లీ వంటి పట్టణాల్లో బహుళ జాతి ఔషధ సంస్థలు ప్రారంభించారని, వారికి అవసర మైన నైపుణ్యాలను విద్యార్థులు పెంపొందించుకుని ఉత్తమ ఉపాధి పొందాలని విజన్టెక్ సంస్థ సీఈఓ వినయ్ తేజ పేర్కొన్నారు. ఈ మేరకు హిందూ ఫార్మసి కళాశాలలో హైదరాబాద్ లోని విజన్టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో మెడికల్ కోడింగ్, ఫార్మకో విజిలెన్స్, క్లినికల్ శాస్, క్లినికల్ రీసెర్చ్ రంగాలలో ఉపాధి అవకాశాలు పై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా రంగాలలో విజన్టెక్ సంస్థ విద్యార్థులకు ఆన్లైన్ ద్వారా ఏర్పాటు చేసిన వివిధ కోర్సుల వివరాలను దానికి చెల్లించ వలసిన బోధన రుసుములు గురించి వివరించారు. అనంతరం విజన్టెక్ సీఈఓ వినయ్ తేజ మాట్లాడుతూ నూతన ఔషధాల ఆవిష్కరణలో నిర్వహించే ప్రీ క్లినికల్ ట్రయిల్స్, క్లినికల్ ట్రయిల్స్, డేటా కలెక్షన్, నూతన ఔష ధాల ప్రవేశాల కోసం చేయవలసిన దరఖాస్తు తదితర శాఖలలో ఉత్తమ ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూధనరావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవి నాగభూషణం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, హెచ్ఎడీ డాక్టర్ ఎన్.హేమ కుమారి, ఫార్మా.డి, బి. ఫార్మసి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్యాంధ్ర సాధనే కూటమి లక్ష్యం..!

## -సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన జూలకంటి..!




**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** ఆరోగాంధ్ర సాధనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 42 మంది లబ్ధిదారులకు రూ. 29 లక్షల 72 వేలు విలువ చేసే చెక్కులను ఆయన చేతుల మీదిగా పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ.., వైద్య చికిత్సకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ప్రతిఒక్కరికీ కూటమి ప్రభుత్వం అందించే సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం వంటిదని వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గం పరిధిలోని పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ కౌండిన్య మహర్షి శత జయంతి వారోత్సవాలకు సరుకులు అందజేత



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** శ్రీ శ్రీ శ్రీ కౌండిన్య మహర్షి శతజయంతి జాతీయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా పలు రకాల వస్తువులను అందజేసినట్లు పరిశ వెంకటేశ్వరరావు తెలిపారు. నేడు జరుగు కార్తీక వన సమారాధన మహెూత్సవం ఆహ్వానం మేరకు సరుకులను అందజేయడం జరిగిందని పరిశ వెంకటేశ్వరరావు తెలిపారు.

# పెదకూరపాడు రోడ్లపై గేదెలు తొలగించండి




**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** కంచర్ల వారి వీధిలో తెలుగు బాప్టిస్ట్ సమీపంలో రోడ్లపై గేదెలు కట్టి రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని స్థానిక ఎస్సీ కాలనీవాసులు ఎంపీడీవో శ్రీ లీలకి వినతి పత్రం అందించారు. రోడ్డుకు ఇరువైపులా మురుగుతో కాలువ బూడిపై రోడ్డుపై వేద్దపు రోడ్డుకు ఇరువైపులా మురుగుతో కాలువ పూడిపోయి రోడ్డుపై వ్యర్థపు నీరు ప్రవహిస్తుందని వారన్నారు. పంచాయతీ అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ అధికారులు స్పందన లేదన్నారు. సీసీ రోడ్డుపై వ్యర్థపు నీరు ప్రవహిస్తూ, చిన్నారులు అటలాడుతూ కింద పడిపోయి దెబ్బలు తగిన సందర్భాలు ఉన్నాయన్నారు. అధికారులు స్పందించి రోడ్లపై గేదెలను కట్టి వేయకుండా చర్యలు తీసుకోవాలని, పెద్దపనీరు రోడ్డుపై ప్రవహించకుండా మురుగు కాలవలో పూడుక తీయాలన్నారు. ఇరువైపులా సైడ్ డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి ప్రజలను ఆరోగ్యంగా ఉండేలా దోమల వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ నిర్వహించాలన్నారు. అర్జీ ఇచ్చిన వారిలో కంచర్ల సుబ్బారావు, కంచర్ల జాన్ బాబు, కంచర్ల అమర్ పాల్గొన్నారు.

# పులివెందుల మెడికల్ కళాశాల పై కక్షను ఆపండి

## జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** పులివెందుల మెడికల్ కళాశాలపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలను వెంటనే విరమించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వమే పులివెందుల మెడికల్ కళాశాలను నిర్వహించాలని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు, ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ కో-కన్వీనర్ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో తెలిపారు. వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ నేషనల్ మెడికల్ కమిషన్ 2024 - 25 విద్యా సంవత్సరంలో పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాలకు 50 ఎంబిబిఎస్ సీట్లు కేటాయిస్తూ 2024 ఆగస్టు 16న లెటర్ ఆఫ్ పర్మిషన్ ఇస్తే కూటమి ప్రభుత్వం ఆ 50 మెడికల్ సీట్లను రద్దు చేసిందని తెలిపారు. వీటితోపాటు 2025 -26 సంవత్సరానికి గాను మరో 150 మెడికల్ సీట్లను కోల్పోయినారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాలకు రెండు అడిషనల్ డిఎంఈ పోస్టులు, 12 ప్రొఫెసర్ పోస్టులు, 25 అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు, 42 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు గతంలోనే మంజూరు చేసి నియమకాలు చేపట్టగా నేటి కూటమి ప్రభుత్వం 2025 డిసెంబర్ లో వేరే ప్రాంతాలకు వారిని బదిలీ చేశారన్నారు. 2025 అక్టోబర్ 11 న పులివెందుల ప్రభుత్వ బోధన ఆసుపత్రిలో ఉన్న ఆధునాతనమైన వైద్య పరికరాలు బ్రాంకోస్కోప్, బెడ్స్, ఆటో క్లేవ్, స్లిట్ ల్యాంప్ తదితర ఆధునాతనమైన వైద్య పరికరాలను తరలించారని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషల్ ఉత్తర్వులు మేరకు నవంబర్ 4న ఆధునాతన పరికరాలను గుంటూరు, కర్నూలు, విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. వెనుకబడిన కడప జిల్లా వాసులకు వైద్య విద్య, వైద్యం అందించటానికి ప్రభుత్వమే పులివెందుల మెడికల్ కళాశాలను కొనసాగించాలని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి డిమాండ్ చేశారు.

# క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

## - పట్టణ సిఐ ఎన్.నాగమల్లేశ్వర రావు

### కోలాహాలంగా క్లస్టర్ స్థాయి ఆటల పోటీలు



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** యువత క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, విద్య, ఉపాధి, ఉద్యోగానికి కూడా సోపానంగా మారుతాయని పట్టణ సిఐ నరహరి నాగమల్లేశ్వర రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీవైష్ణవి ప్రగతి కాలేజ్ నందు భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, మై భారత్ కేంద్ర గుంటూరు, పేస్ సొసైటీ ల సంయుక్త ఆధ్వర్యం లో యువతకు క్లస్టర్ స్థాయి క్రీడల పోటీలు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, రన్నింగ్ 100 మీటర్లు, షాట్ పుట్ ఈవెంట్లలో జరిగాయి. ఈ పోటీలను సిఐ ప్రారంభించగా, సబ్ ఇన్స్పెక్టర్ జె.శ్రీనివాసరావు, సత్తెనపల్లి మండల కార్యాలయ పరిపాలన అధికారి టి.శ్రీనివాసరావు, అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఐ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ యువతకు చదువుతో పాటు క్రీడలు చాలా అవసరమని పేర్కొన్నారు. అనేక మంది యువత కేవలం చదువుకు ప్రాధాన్యత ఇస్తూనే, క్రీడలలో కూడా రాణించినట్లయితే శారీరికంగా మానసికంగా ఏ సమస్యనైనా ఎదుర్కొనే శక్తి కలుగుతుందన్నారు. మండల కార్యాలయ పరిపాలన అధికారి టి.శ్రీనివాస రావు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సాధారణమని, ఓటమి గెలుపుకు నాంది అని తెలిపారు అలాగే గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించేందుకు క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గుంటూరు మై భారత్ కేంద్రను ఆయన అభినందించారు. క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొనగా వాలీబాల్, కబాడీ పోటీలు హెూరాహెూరీగా జరిగాయి. ఈ కార్యక్రమములో శ్రీ వైష్ణవి ప్రగతి కళాశాల డైరెక్టర్లు డి.శివ బ్రహ్మారెడ్డి, ఓ.శ్రీనివాసాచారి, పేస్ సొసైటీ సెక్రటరీ పారుపల్లి రమేష్, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ క్రీడా పోటీలు చూసేందుకు చుట్టుపక్కల ఇతర ప్రాంతాలుంచి పెద్ద ఎత్తున యువకులు తరలి వచ్చారు.

# మిరప పొలాలను పరిశీలించిన ఉద్యాన అధికారిని అరుణ



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని గంగిరెడ్డి పాలెం, మాచవరం గ్రామంలోని మిరప పొలాలను మండల ఉద్యాన అధికారిని అంజలి పరిశీలించారు. మిరపలో ఆకులు పసుపు రంగు మారడం గమీనించడం జరిగిందన్నారు. వర్షాల సమయంలో పొలాల్లో నీరు ఎక్కువ చేరడం వలన మొక్కలు భూమి నుంచి పోషకాలు తీకోకపోవడం వలన ఆకులు పసుపు రంగుకి మారుతుందన్నారు. మిరప ఆకులు పసుపు రంగుకి మారటం గమనించి నట్లయితే వెంటనే 19:19:19 5 గ్రా, సూక్ష్మ పోషకాల మిశ్రమం 5గ్రా లీటర్ నీటికి కలిపినా ద్రావణన్నిఒకదాని తరువాత ఒకటి వారం రోజుల వ్యవధిలో 2-3 సార్లు పిచికారి చేసుకోవాలన్నారు. అలాగే మిరపలో బాక్టీరియా ఆకు మచ్చ, కానోఫోర వంతు తెగుళ్ళు ఆశించినట్లయితే 10 లీటర్ల నీటికి 30 గ్రా కాపర్ ఆక్సిక్లోరైడ్ మరియు 1గ్రా స్ట్రెప్టోసైక్లిన్ కలిపిన ద్రావణం పిచికారి చెయ్యాలన్నారు. ఈ విదంగా మిరప రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయకురాలు కరుణ కుమారి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే అంగవైకల్యం తప్పదు

## -ఎయిమ్స్ చర్మ వ్యాధుల వైద్య విభాగ హెచ్ఓడి డాక్టర్ హరిత



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** కుష్టు వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే అంగ వైకల్యం తప్పదని ఎయిమ్స్ వైద్యశాల డెర్మటాలజీ హెచ్ ఓ డి డాక్టర్ హరిత అన్నారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17 నుంచి 30 వ తేదీ వరకు కుష్టు వ్యాధి నిర్ధారణ శిబిరాలను నిర్వహించనున్నారు. శిబిరాల్లో పాల్గొననున్న ఆశాలు, ఏఎన్ఎం లు మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో ప్రతి ఇంటికి వెళ్లి లక్షణాలను పరిశీలించి కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించే ప్రక్రియ ను నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి ఇందిరా నగర్, కుప్పురావు కాలనీ, మార్కండేయ కాలనీ ఏఎన్ఎంలు ఆశాలకు గురువారం మంగళగిరి గణపతి నగర్ లోని ఇందిరానగర్ అర్బన్ ప్రైమరీ ఆరోగ్య కేంద్రం నందు శిక్షణ ఇచ్చారు. అర్బన్ ప్రైమరీ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ పి అనూష ఆధ్వర్యంలో ఎయిమ్స్ డెర్మటాలజీ హెచ్ ఓ డి డాక్టర్ హరిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డాక్టర్ హరిత మాట్లాడుతూ, చర్మంపై తెలుపు, రాగి రంగులో స్పర్శ లేని మచ్చలు ఉన్నా, వెంట్రుకలు రాలిపోతున్నా కుష్టు వ్యాధి లక్షణంగా గుర్తించి ఆసుపత్రికి పంపాలని తెలిపారు. దీనిని ముందస్తుగా గుర్తిస్తే శాశ్వతంగా నివారించవచ్చునని నిర్లక్ష్యం చేస్తే అంగవైకల్యం బారిన పడతారని తెలిపారు. ప్రజలకు కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించాలన్నారు. గతం కంటే బాధితులు తగ్గినప్పటికీ, పలువురులో లక్షణాలు కనిపిస్తున్నాయని తెలిపారు. వారిని సైతం గుర్తించి చికిత్స అందించగలిగితే కుష్టు వ్యాధి నివారణ రహిత మంగళగిరి లక్ష్యాన్ని సాధించవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ జోసఫ్, మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీమన్నారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

# గంగిరెడ్డిపాలెం గ్రామంలో తిరగబడ్డ ఆటో పలువురికి తీవ్ర గాయాలు



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలం గంగిరెడ్డిపాలెం వెళ్లే రహదారిలో ఆటోకు ఎడ్ల జత అరక ఢీకొట్టంతో ఆటో తిరగబడింది దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న వారికి తీవ్ర గాయాలు కాగా ఆటో డ్రైవర్ కు ప్రమాద భరితంగా ఉంది. ఇదే ఆటోలో గంగిరెడ్డిపాలెం గ్రామంలో ఒక మహిళకు పాము కాటు వేయడంతో చికిత్స నిమిత్తం పిడుగురాళ్ల కు తరలిస్తున్నారు ఇదే సమయంలో రోడ్డు ప్రమాదం జరగటంతో ఆ మహిళను హుటాహుటిన ద్విచక్ర వాహనంపై పిడుగురాళ్ల ప్రైవేటు వైద్యశాలకు తరలించారు సంఘటన స్థలానికి మాచవరం ఎస్ఐ తిరుపతిరావు చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు అరకతోలే రైతులకు కూడా తీవ్ర గాయాలు అయ్యాయి . తీవ్ర గాయాలైన వారిని 108 వాహనం ద్వారా పిడుగురాళ్ల ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.

# కష్టకాలంలో కార్యకర్తలకు ఆర్థిక భరోసా సభ్యత్వ బీమా..!



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** టీడీపీ కార్యకర్తల కష్టకాలంలో ఆర్థిక భరోసాను ప్రమాద బీమా రూపంలో అధిష్టానం అందిస్తోందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గుర్తుచేశారు. నియోజకవర్గ పరిధిలో రూ.100 సభ్యత్వలం తీసుకుని వివిధ రకాల ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురు కార్యకర్తల కుటుంబాలకు శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో రూ. 5 లక్షల నగదు చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. బీమా చెక్కులను అందుకున్న వారిలో మాచర్ల కు చెందిన టీడీపీ కార్యకర్త మావిళ్ల ఆంజనేయులు ప్రమాదం మృతి చెందగా ఆయన భార్య సాగరు, వెల్దుర్తి మండలం, శిరిగిరిపాడుకు చెందిన కోలా శ్రీనివాసరావు ప్రమాదంలో మృతి చెందగా భార్య నాగమణి, రెంటచింతల మండలం, గోలి గ్రామానికి చెందిన మాచవరపు నాగేశ్వరరావు మృతి చెందగా భార్య యేసమ్మ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ కొమెర దుర్గారావు, టీడీపీ యువనాయకులు తోట వీరాంజినేయులు, లోయపల్లి హనిమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి స్కూల్ ఆధ్వర్యంలో వందేమాతరం కు 150 వసంతాల



**మాచవరం, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ మాచవరం వారి ఆధ్వర్యంలో వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు వచ్చిన సందర్భంగా మాచవరం మండలంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. అని ఎస్సై తిరుపతిరావు అన్నారు. కార్యక్రమముకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై వందేమాతరం గేయం యొక్క ఉద్దేశ్యంని వివరించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలో వందేమాతరంకు 150 వసంతాల వేడుక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఎంఈఓ 2 డి శ్రీధర్ అన్నారు. మాచవరం పోలీస్ స్టేషన్ లో కూడా వందేమాతరంకు 150 వసంతాల కార్యక్రమం నిర్వహించారు. మాచవరం పురవీధుల్లో శ్రీ సత్య సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థినీ విద్యార్థులచే స్కూల్ డైరెక్టర్ గురూజీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను చేత బూని వందేమాతరం గురించి వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న నియోజకవర్గాల ఇన్చార్జ్ (ఆర్సీ) గా పనిచేసేందుకు విలేకరులు కావలెను. వాటిలో నరసరావుపేట, వినుకొండ, పొన్నూరు, తెనాలి, తాడికొండ, మంగళగిరి చిలకలూరిపేట, పెద్దకూరపాడు మండలాల నుంచి దాచేపల్లి, నరసరావుపేట టౌన్, నరసరావుపేట రూరల్, రొంపిచర్ల మండలాలకు విలేకరులు కావలెను. సంప్రదించేందుకు

ఎన్.లక్ష్మినారాయణ

(రీజనల్ మేనేజర్), ఫోన్ నెం 63011 07116

# విజ్ఞానంతో పాటు నైపుణ్యము చాలా అవసరం

## - జిల్లా విద్యాధికారి ఎల్ చంద్రకళ



**దూళిపాళ్ల లయోలా ఇంజనీరింగ్ కళాశాలలో స్కిల్ కాంపిటీషన్ సందర్శన**

సత్తెనపల్లి , మేజర్ న్యూస్ : విద్యార్థులకు విజ్ఞానంతో పాటు నైపుణ్యం కూడా చాలా ముఖ్యమని ఇది పాఠశాల స్థాయి నుంచి అలవర్చుకోవాలని జిల్లా విద్యాధికారి ఎల్ చంద్రకళ అన్నారు. శుక్రవారం మండలంలోని దూళిపాళ్ల లయోలా ఇంజనీరింగ్ కళాశాలలో స్కిల్ కాంపిటీషన్ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభ కార్యక్రమానికి డిఇఓ ఎల్ చంద్రకళ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సభకు సమగ్ర శిక్ష జి సి డి ఓ రేవతి అధ్యక్షత వహించారు. ఈ సభలో డీఈవో చంద్రకళ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు వృత్తి విద్యా కోర్సులను కూడా పెంపొందించుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా ఇచ్చిన ప్రాజెక్టులను సృజనాత్మకంగా ఆలోచించాలి కానీ సెల్ఫోన్ల పైగాని, గూగుల్ పై కాని ఆధారపడకూడదని అన్నారు. ఈ కాంపిటేషన్లో పాల్గొన్న విద్యార్థులకు ఇచ్చే సర్టిఫికెట్లు ఇంటర్ డిగ్రీ ఎంటెక్ వరకు తోడ్పడతాయని అన్నారు.గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్-సమగ్ర శిక్ష సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ స్కిల్ కాంపిటీషన్స్ 25-26 పల్నాడు జిల్లాకు సంబంధించి 11 ట్రేడ్స్ విభాగాలలో 66 స్కూల్స్ నుంచి 240 ప్రాజెక్టులతో 900 మంది విద్యార్థులు ఈ స్కిల్ కాంపిటీషన్స్ నందు పాటిస్పేట్ చేశారు. అగ్రికల్చర్ ట్రేడ్ నందు జెడ్ పి హెచ్ ఎస్ దొడ్లేరు మొదటి బహుమతిని, అపెరల్ టీం నందు జెడ్పిహెచ్ఎస్ మాదల టీం , ఆటోమోటివ్ ఫీల్ నందు ఏపీ మోడల్ స్కూల్ దుర్గి , టీం బ్యూటీ అండ్ వెల్నెస్ నందు ఏపీ మోడల్ స్కూల్ కారంపూడి టీం, బి ఎఫ్ ఎస్ ఐ ట్రేడ్ నందు జెడ్ పి హెచ్ ఎస్ బృగుబండ, ఎలక్ట్రానిక్స్ ట్రేడ్ నందు జడ్పిహెచ్ఎస్ మాదల టీం, ఫుడ్ ప్రాసెసింగ్ అండ్ టెక్నాలజీ ట్రేడ్ నందు జెడ్ పి హెచ్ ఎస్ కారంపాడి టీం, హెల్త్ కేర్ ట్రైన్ నందు జడ్పిహెచ్ఎస్ సాతులూరు టీం, ఐటీ అండ్ ఐ టి ఎస్ ట్రేడ్ నందు ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ బాయ్స్ అచ్చంపేట, రిటైల్ ట్రేడ్ నందు జడ్పీహెచ్ఎస్ బృగుబండ టీం, మొదటి స్థానాల కు ఎంపిక కాబడినవి త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి రాష్ట్ర స్కిల్ కాంపిటీషన్స్ నందు పల్నాడు జిల్లా నుంచి ఈ పై టీములు అర్హత సాధించినవి.

# వ్యభిచార గృహం పై పోలీసుల దాడి

**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక చెంచుపేట లోని కోనేరు బజార్లో ఓ నివాస గృహంలో వ్యభిచారం చేస్తున్నారన్న సమాచారం మేరకు దాడి చేసి మహిళలను ఒక యువతని అదుపులోకి తీసుకున్నట్లు త్రీ టౌన్ సీఐ సాంబశివరావు శుక్రవారం తెలిపారు. తమకు రాబడిన పక్కా సమాచారంతో ప్రణాళికతో డేకాయ్ ఆపరేషన్ నిర్వహించి గృహం పై దాడి చేయగా ఆ గృహంలో వ్యభిచార నిర్వహిస్తున్న ఇద్దరూ మధ్య వయసు కలిగిన మహిళలు, ఒక యువతిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ దాడి లో విటుడు అక్కడ నుండి తప్పించుకుని పారిపోయినట్లు, విటుడు ఆర్గనైజర్ కి చెల్లించిన ఫోన్ పే ఆధారంగా విటుడు ఆచూకీ కొరకు, వీరందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సీఎం చంద్రబాబును కలిసిన రావిపాటి



**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** గుంటూరులోని ఆచార్య ఎన్జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శుక్రవారం జరిగిన ఎన్జి రంగా 125వ జయంతి వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. గుంటూరులో హెలీప్యాడ్ వద్ద జిల్లా శాసనసభ్యులు ఉన్నత స్థాయి అధికారులతో పాటు మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రిని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రోత్సాహం మరువలేనిది

◆ ఇండియన్ ఉమెన్స్ క్రికెటర్ శ్రీచరణి ◆ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని చిన్నికి ప్రత్యేక ధన్యవాదాలు



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ఇండియన్ వుమెన్స్ క్రికెట్ లో మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ ప్లేయర్స్ కష్టం, అనుభవం తమకు ఎంతో గానో ఉపయోగపడ్డాయి. వారి కష్టం కనబడలేదు... వాళ్ల కష్టం వల్లే ఇండియన్ ఉమెన్స్ క్రికెట్ కనబడుతుందని ఇండియా ఉమెన్ క్రికెట్ ప్లేయర్ శ్రీ చరణి అన్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా క్రికెట్ వరల్డ్ కప్ విజేత, టీమిండియా సభ్యురాలైన తెలుగమ్మాయి శ్రీచరణి శుక్రవారం ఉండవల్లిలో సీఎ చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లను మర్యాదపూర్వకంగా కలిసింది. అనంతరం మంగళగిరి క్రికెట్ స్టేడియంలో ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు, ఇండియా వుమెన్స్ క్రికెట్ మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా శ్రీచరణి మాట్లాడుతూ తనకి రెండున్నర కోట్ల రూపాయల నగదు, గ్రూప్ వన్ ఉద్యోగం, కడపలో 1000 చ.గ. స్థలం కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, క్రికెట్ గేమ్ ప్రోత్సహిస్తూ, వుమెన్స్ క్రికెటర్స్ అండగా నిలబడి మద్దతు తెలుపుతున్న మంత్రి నారా లోకేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన క్రికెట్ జీవితంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రోత్సాహం మరువలేనిదంటూ ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ (చిన్ని) కి ధన్యవాదాలు తెలిపారు. వరల్డ్ కప్ సాధించి కప్ ను తమ చేతుల్లోని తీసుకున్నప్పుడు అందరికి ఆనంద భాష్పాలు వచ్చినట్లు తెలిపారు. వరల్డ్ కప్ అందుకోవటం తమ జీవితాల్లో మర్చిపోలేని ఒక అనుభూతి అంటూ చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీను కలవటం ఇండియ వుమెన్స్ క్రికెటర్స్ లో ఎంతో స్ఫూర్తి నింపిందన్నారు. ఇది ప్రారంభం మాత్రమే, కెరియర్ చాలా వుందని జీవితంలో రిలాక్స్ కావొద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మోటివేషన్ అందించారని తెలిపారు. అదే విధంగా సీఎం చంద్రబాబు నాయుడు ఇక్కడితో ఆగొద్దు, సాధించాల్సింది చాలా ఉంది, చాలా చేయగలవు అంటూ స్ఫూర్తి నింపారని తెలిపారు. పీఎం నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లను కలవటం చాలా సంతోషంగా వుందన్నారు. వాళ్లు తనపై వుంచుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా ప్రయత్నం చేస్తానన్నారు. డబ్ల్యూపిఎల్ ఆక్షన్ లో రూ.55 లక్షలకు డిసి తనని తీసుకున్నప్పుడు తన జీవితం మలుపు



తిరిగిందనే నమ్మకం కలిగిందన్నారు. ఈ అవకాశం వదిలిపెట్టకుండా తానెంటో నిరూపించుకోవాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

**త్వరలోనే మహిళ క్రికెట్ అకాడమీ**

ఇండియన్ వుమెన్ క్రికెటర్ శ్రీచరణి రాష్ట్రంలో రాబోయే వుమెన్స్ క్రికెటర్స్ కి ఆదర్శంగా నిలిచిందని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ అన్నారు. ఏసీఏ తరుపున మహిళ క్రికెట్ అకాడమీ ప్రారంభించబోతున్నట్లు ప్రకటించారు. శ్రీచరణి కి త్వరలోనే ఏసీఏ తరుపున ఘనంగా సన్మానించటంతోపాటు ప్రోత్సాహక బహుమతి కూడా అందిస్తామన్నారు. ఉండవల్లి లోని సీఎం చంద్రబాబు, విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లను ఏసీఏ ఆధ్వర్యంలో శ్రీచరణి కలవటం జరిగిందన్నారు. వరల్డ్ కప్ విజేత అయిన ఇండియ టీమ్ సభ్యురాలుగా శ్రీచరణి వుండటం ఎంతో గర్వంగా వుందన్నారు. శ్రీ చరణిను ఆదర్శంగా తీసుకుని రాష్ట్రంలో ఎంతో మహిళలు క్రికెట్ రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. ఇండియ వుమెన్ క్రికెట్ మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ నేతృత్వంలో వరల్డ్ కప్ లో రెండు సార్లు ఫైనల్స్ ఆడిందని గుర్తు చేశారు. ఏసీఏ మహిళ కోచ్ గా మిథాలీ రాజ్ వుండటం ఏపీలో వున్న వుమన్ క్రికెట్ ప్లేయర్ గర్వంగా ఫీల్ అవుతున్నారన్నారు. ఏసీఏ తరుపున మహిళ క్రీడాకారులకు ప్రోత్సహించే విధంగా వైజాగ్ లో మిథాలీ రాజ్ పేరుతో ఒక స్టాండ్ ప్రారంభించటం జరిగిందని. మిథాలీ రాజ్ మహిళ క్రికెట్ ఈ దశకు చేరుకోవటానికి ఎంతోగా నో కృషి చేసిందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ కోశాధికారి దండ మూడి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బి.విజయకుమార్, అపెక్స్ కౌన్సిల్ మెంబర్ అస్కార్ వినోద్ కుమార్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం

**పల్నాడు జిల్లా మేజర్ న్యూస్ :** ఒక్కరోజు ప్రధానమంత్రి విశ్వకర్మ లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం ఎమ్మెస్ ఎం ఇ డెవలప్మెంట్ ఫెసిలిటేషన్ ఆఫీస్, విశాఖపట్నం శ్రీ డి వీరయ్య, అసిస్టెంట్ డైరెక్టర్ ఈ పీఎం విశ్వకర్మ అవగాహన కార్యక్రమం నిర్వహించారు 07తేదీ 11 వ నెల 2025, మున్సిపల్ ఆఫీస్ గెస్ట్ హౌస్ నరసరావుపేట పల్నాడు జిల్లా యందు జరిగింది.ఈ పీఎం విశ్వకర్మ అవగాహన యొక్క ముఖ్య ఉద్దేశం తయారు చేసుకున్న ఉత్పత్తులకు ఏ విధముగా మార్కెటింగ్ చేసుకోవాలి మరియు బ్రాండింగ్, లోగో, ప్యాకేజింగ్, టైం మేనేజ్మెంట్, మార్కెటింగ్ తదితర విషయాల అవగాహన గురించి ఈ ప్రోగ్రాం యొక్క ముఖ్య ఉద్దేశముగా తెలిపారు. ఈ పీఎం విశ్వకర్మ అవగాహన కార్యక్రమంకు ముఖ్య అతిథిలుగా జిల్లా పరిశ్రమల శాఖ నవీన్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ ఇంచార్జి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్డీఎం, ఎస్ ఆర్ ప్రసాద్, స్కిల్ డెవలప్మెంట్ డిస్టిక్ మేనేజర్ తామంజి రావు, డి ఎస్ డి ఓ, నరసరావుపేట, పల్నాడు జిల్లా బొప్పూడి సాయి, శ్రీకృష్ణమాచారి పిఎం విశ్వకర్మ నాయకులు మరియు వివిధ రకాల కుల వృత్తుల ఆర్టిజెన్స్ హాజరు అయ్యారు. సుమారుగా ఈ అవగాహన సదస్సుకు 100 మంది ఆర్టిజన్స్ హాజరు అయ్యారు. ఆర్టిజన్స్ కు అవసరమైన సూచనలను మరియు అవగాహన కార్యక్రమ వివరాలు వివిధ



డిపార్ట్మెంట్స్ నుంచి వచ్చి ఉన్న అధికారులు వారికి వివరించారు. శ్రీ డి వీరయ్య, అసిస్టెంట్ డైరెక్టర్, ఎం ఎస్ ఎం ఈ డి ఎఫ్ ఓ, విశాఖపట్నం, ఈ అవగాహన కార్యక్రమంలో ఆర్టిజన్స్ తయారు చేసుకున్న ఉత్పత్తులను ఏ విధంగా విక్రయించుకోవాలో వివరించారు. తదుపరి వివిధ డిపార్ట్మెంట్ నుంచి వచ్చిన అధికారులు వివిధ కుల వృత్తుల ఆర్టిజన్స్ కి ఉన్న ప్రశ్నలకు జవాబులు మరియు సూచనలు వివరించారు.తదుపరి వచ్చిన వారందరికీ డి వీరయ్య, అసిస్టెంట్ డైరెక్టర్, ఎం ఎస్ ఎం ఈ డి ఎఫ్ ఓ వారు అందరికీ ధన్యవాదాలు తెలిపి, పీఎం విశ్వకర్మ అవగాహన కార్యక్రమం అందరికీ చాలా ఉపయోగకరంగా ఉంది అని చెప్పి ఈ అవగాహన సదస్సును ముగించారు.

# పత్తి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

## మార్కెట్లో పత్తి ధరలు తగ్గేవరకు సిసిఐ నేరుగా కొనుగోలు చేస్తుంది



పల్నాడు జెసి సూరజ్ ధనుంజయ్

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** మార్కెట్లో పత్తి ధర కనీస మద్దతు ధర కన్నా తక్కువగా ఉన్నంతకాలం సిసిఐ కొనుగోలులు సాగుతాయని, కాబట్టి పత్తి రైతు దళారులను ఆశ్రయించకుండా తమ నాణ్యమైన పత్తిని సీసీఐ వారికి మద్దతు ధరకు అమ్ముకోవచ్చని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ పేర్కొన్నారు. శుక్రవారం పత్తి కొనుగోలు పై జరిగి అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. చైర్మన్ కోమటినేని శోభారాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఎం జగ్గారావు, సీసీఐ ప్రతినిధి కెవిఎన్ ఉపేంద్ర కుమార్ లు ఉన్నారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రత్తి పంటకు కనీస మద్దతు ధర క్వింటాకు రూ.8,110/- చొప్పున రైతుల నుండి



ప్రత్తిని కొనుగోలు చేస్తారని తెలియజేశారు. పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు తమ పంట వివరాలు ఈ క్రాప్ లో నమోదు చేసుకొని ఉండాలి. ఈ క్రాప్ లో నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే తమ ప్రత్తి పంటను సీసీఐ కొనుగోలు కేంద్రాలను అమ్ముకునే అవకాశం ఉంటుంది. ఈ క్రాప్ లో తమ పంట వివరాలను నమోదు చేసుకున్న ప్రత్తి రైతు తమ గ్రామంలోని రైతు సేవ కేంద్రాన్ని సంప్రదించి అక్కడ గ్రామ వ్యవసాయ సహాయకులతో తమ వివరాలను సీఎం యాప్ లో నమోదు చేయించుకోవాలనీ వివరించారు. సీఎం యాప్ లో వివరాలను నమోదు చేయించుకున్న రైతు తన ప్రత్తి పంటను సీసీఐకి అమ్ముటకు కపాస్ కిసాన్ మొబైల్ యాప్ లో తనకు ఇష్టమైన కొనుగోలు కేంద్రాన్ని (జిన్నింగ్ మిల్లు) మరియు పంటను తీసుకువచ్చే తేదీని ఎంపిక చేసుకోవాలనీ తెలిపారు. పై విధంగా ఈ క్రాపు, సీఎం యాప్ మరియు కపాస్ కిసాన్ యాపులలో స్లాట్ బుకింగ్ అయిన రైతు తన ప్రత్తి పంట నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉంటేనే సిసిఐ వారు కొనుగోలు చేస్తారు అని తెలియజేశారు.